ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




2 నిరంతరం ప్రయాణం అంతరాయం...రైల్వే మంత్రి దృష్టికి ఆర్ఓబీ సమస్య

కడప | సంపుటి:01 | సంచిక:32 | బుధవారం | డిసెంబర్ 11, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana

# వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

-పాలనలో మరింతగా సాంకేతికత వినియోగం
-విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు
-ఆర్టీజీఎస్‌కు మొత్తం పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత
-మరో వెయ్యి సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు
-జనవరి 1న జనన-మరణాల నమోదుకు నూతన పోర్టల్

## ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- సమర్ధవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని, రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని చెప్పారు. మొదటగా ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీకృతం చేసుకోవాలని.. అంతిమంగా 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎంవోతో సహా ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**వాట్సప్ వేదికగా సరికొత్త వ్యవస్థ :** కుల ధృవీకరణ దగ్గర నుంచి ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాలను పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు. వినతుల పరిష్కార విధానం, ప్రజల సంతృప్తి స్థాయి కూడా ఆర్టీజీఎస్ పరిశీలించాలని అన్నారు.

**విజువల్స్ ఇంటిగ్రేషన్ :** డ్రోన్లు, సీసీ కెమేరాలు, శాటిలైట్లు, ఐవోటీ డివైజ్‌ల ద్వారా సేకరిస్తున్న విజువల్స్‌ను కూడా సమీకృతం చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇటీవల గూగుల్ మ్యాప్‌ల ద్వారా గుర్తించిన గంజాయి తోటలను డ్రోన్ల సాయంతో ధృవీకరించుకోవడం జరిగిందని.. అలాగే రానున్న రోజుల్లో పంట తెగుళ్లను గుర్తించి, రైతులను అప్రమత్తం చేసేందుకు డ్రోన్లు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు.


మిగతా 2లో

### 11, 12వ తేదీల్లో కలెక్టర్ల సమావేశం

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో కలెక్టర్ల సమావేశం

2

## చెత్తపన్ను వేసినా చెత్తను మాత్రం తొలగించలేదు



-వచ్చే అక్టోబర్ నాటికి చెత్తను పూర్తిగా తొలగిస్తాం
-రాష్ట్రంలో మరిన్ని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు
-మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,పల్నాడు:

వైపీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేయటం తప్ప...చెత్తను తొలగించకుండా అవగాహనరాహిత్యంగా వ్యవహరించిందని మంత్రి నారాయణ ఆరోపించారు..రాష్ట్రంలో గత ఐదేళ్లలో భారీగా చెత్తపేరుకుపోయిందని విమర్శించారాయన..పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలం కొండవీడు లో మంత్రి నారాయణ పర్యటించారు.పట్టణ ఘన వ్యర్థాలు నిర్వహణ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం తో కలిసి పరిశీలించారు..జిందాల్ సంస్థ ఆధ్వర్యంలో చెత్త నుంచి విద్యుత్ ను తయారుచేస్తున్నారు..చెత్త నిర్వహణ,విద్యుత్ ఉత్పత్తి ఏ విధంగా తయారవుతుందనే వివరాలను ప్లాంట్ మొత్తం తిరిగి అడిగి తెలుసుకున్నారు మంత్రి.

ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.2014-19 మధ్య మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇతర దేశాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి అధ్యయనం చేశామని నారాయణ చెప్పారు..సింగపూర్ లో 4 ప్లాంట్ లు,టోక్యోలో 49 చెత్త ప్లాంట్లున్నా యన్నారు..వాటి మాదిరిగానే ఏపీలో 13 జిల్లాల్లో ప్లాంట్ లు పెట్టాలని గతంలో నిర్ణయించామని వెల్లడించారు..గతంలోనే రాష్ట్రంలోని విశాఖపట్నం,గుంటూరు సమీపంలోని కొండవీడులో రెండు ప్లాంట్లను ప్రారంభించామన్నారు..అయితే గత ప్రభుత్వం అధికారం లో కి వచ్చిన తరువాత చెత్త మిగిలించి , ప్లాంట్ లను వదిలేసిందని విమర్శించారు.

మిగతా 2లో



2

### రూ.11,467 కోట్లతో రాజధాని నిర్మాణ పనులు

అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ప్రభుత్వం ఆమోదం



### ఇప్పుడు సమయం ఆసన్నమైంది

వైయస్సార్సీపీ నేతలతో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

### 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి' పోస్టర్ ఆవిష్కరణ

2

తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించిన నేతలు






### పవన్ కల్యాణ్ ఆఫీసుకు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి అరెస్ట్

2

నిందితుడు నూక మల్లికార్జున రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు


# నమస్సుమాంజలి




పతనమవుతున్న పత్రికా రంగంలో ప్రజాసమస్యలపై పోరాటాన్ని సాగిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలపై
పూర్తి స్థాయి సమాచారాన్ని చేరవేస్తూ అవినీతి అధికారులపై అనేక వాస్తవ కథనాలను అందిస్తూ
13 వసంతాలు పూర్తిచేసుకుంటూ అనేక అడ్డంకులను అధిగ మించి నాలుగు ఎడిషన్ లతో పిడిఎఫ్ మరియు
ఈ పేపర్ నుంచి విజయవాడ కేంద్రంగా కడప అనంతపురం,ఏలూరు ఎడిషన్ లతో ముద్రణ ప్రారంభించి ఉమ్మడి
జిల్లాల పరిధిలో వడివడిగా అడుగులు వేస్తున్న ప్రజాభూమి దిన పత్రికను ఆదరిస్తున్న అభిమాన పాఠకులకు
అనుక్షణం మా వెంటే ఉంటూ పత్రిక అభివృద్ధి లో పాలు పంచు కుంటున్న మా అభిమాన పాత్రికేయ బృందానికి
అభినందలు తెలుపుతూ త్వరలో మరిన్ని ఎడిషన్ లతో ప్రజాభూమి ప్రజలకు నేరుగా చేరువ అవుతుందని
తెలుపుటకు సంతోషిస్తూ పాఠకలోకానికి

ఇదే మా నమస్సుమాంజలి

ప్రజాభూమి

## నిరంతరం ప్రయాణం అంతరాయం

### కేంద్రమంత్రిని కలిసిన పలాస ఎమ్మెల్యే

ప్రజాభూమి పలాస:

కాశీబుగ్గ ఎల్సీ గేటు వద్ద నిలిచిపోయిన రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి శ్రీకాకుళం జిల్లా, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి పలాస ఎమ్మెల్యే మంగళవారం కలిశారు. గత కొంతకాలంగా ఆ పనులు నీలుగుతున్న కారణాలను ఆయనకు వివరించారు. రద్దీగ ఉండే పలాస రైల్వే స్టేషన్ కు కూతవేటు దూరంలో ఈ నిర్మాణం కొనసాగుతుండడం, ట్రైన్ ట్రాఫిక్ కారణాలతో అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు నిలిచిపోతున్నాయని, ప్రాణాపాయ పరిస్థితులు నెలకొంటున్నాయని వివరించారు.

ఆర్‌ఓబీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి, ఆర్‌ఓబీ నిర్మాణానికి హామీ ఇచ్చారు.

# వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

మొదటిపేజీ తరువాయి

అలాగే రాష్ట్రంలోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించేందుకు డ్రోన్ల ద్వారా ప్రమాద స్థలాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

**ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి :** రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన అభిప్రాయ సేకరణలో నాణ్యతకు తగ్గ ధర, 48 గంటల్లో డబ్బులు జమ చేయడం, రవాణా సౌకర్యం, గోనె సంచుల లభ్యతపై 90 శాతానికి పైగా రైతులు తమ సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. సంతృప్తి స్థాయి తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగ్గా సేవలు అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఒకవేళ ఎక్కడైనా అసంతృప్తి ఉంటే..ఎందుకు వ్యక్తమవుతోందనే దానిని పరిశీలించి తక్షణం ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచార ప్రామాణికతను విశ్లేషించి, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**95 శాతం దాటిన హౌస్‌హోల్డ్ ట్యాగింగ్ :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్ చివరి దశకు వచ్చిందని, ఇప్పటికే 95 శాతం కుటుంబాల జియో ట్యాగింగ్ పూర్తిచేశామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ట్యాగింగ్ సక్రమంగా జరిగిందా, లేదా అనేది సరిచూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.రూ.20 కోట్లతో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలు :ఆధార్ సంబంధిత సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన మరో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించిన రూ.20 కోట్ల నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి అనుమతిచ్చారు. వీలైనంగా త్వరగా గ్రామ – వార్డు సచివాలయాల్లో వెయ్యి ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

**ప్రత్యేక పోర్టల్ నందు భారీ ప్రాజెక్టుల ప్రగతి :** రాష్ట్రంలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒకే పోర్టల్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్డేట్ చేయాలని చెప్పారు.

**జనన-మరణ ధృవ పత్రాలకు కొత్త పోర్టల్ :** రాష్ట్రంలో జనన – మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పంచాయతీ రాజ్ – పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఈ పోర్టల్ కొనసాగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# 11, 12వ తేదీల్లో కలెక్టర్ల సమావేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు.

అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు.

మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టీకల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

# రూ.11,467 కోట్లతో రాజధాని నిర్మాణ పనులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల మేర వ్యయం అవు తుం దని ప్రభుత్వం పేర్కొంది. కేంద్రం సహకారంతో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివద్ధి బ్యాంకు (ఏడీబీ) రుణాలతో ఈ పనులు చేపడుతున్నారు. ఈ నిధులతో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల బంగ్లాలు, ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లు, సెక్రటేరియట్ టవర్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేశారు.

# పవన్ కల్యాణ్ ఆఫీసుకు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను చంపేస్తానంటూ ఆయన కార్యాలయానికి ఓ వ్యక్తి బెదిరింపు కాల్స్ చేయడం తెలిసిందే. ఈ కాల్స్ చేసిన వ్యక్తిని తిరువూరుకు చెందిన నూక మల్లికార్జునరావుగా గుర్తించారు. ఉప ముఖ్యమంత్రికి బెదిరింపు కాల్స్ రావడంతో వెంటనే స్పందించిన హోంమంత్రి అనిత పోలీసులను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో, పవన్ కు బెదిరింపు కాల్స్ చేసిన మల్లికార్జునరావును పోలీసులు అరెస్ట్ చేశారు.

ఆ వ్యక్తి బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ స్టేడియం సమీపం నుంచి పవన్ పేషీకి కాల్ చేసినట్టు గుర్తించారు. అభ్యంతరకర భాషతో కూడిన సందేశం కూడా పంపాడు. తాజాగా అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకు ఇలా కాల్ చేయాల్సి వచ్చింది? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా, నూక మల్లికార్జునరావు మానసిక స్థితి సరిగా లేదని తెలుస్తోంది. అతడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ చేసినట్టు భావిస్తున్నారు.

# చెత్తపన్ను వేసినా చెత్తను మాత్రం తొలగించలేదు

మొదటిపేజీ తరువాయి

వైసీపీ సర్కార్ అవగాహనారాహిత్యంతో మిగిలిన ప్లాంట్ లు నెలకొల్పలేదని అన్నారు.... ఒక్క కొండవీడు ప్లాంట్ కి 3 కార్పొరేషన్లు,6 మున్సిపాలిటీల నుంచి ప్రతి రోజూ 1200 టన్నుల చెత్త వస్తుందని ,ఈ చెత్తను తగులబెట్టి విద్యుత్ ఉత్పత్తి చేసి... బూడిద నుంచి ఇటుకలు తయారు చేస్తారని తెలిపారు..రాష్ట్రంలో ప్రతి రోజూ 6890 టన్నుల ఘన వ్యర్థాలు మున్సిపాలిటీల నుంచి వస్తున్నాయని... కొండవీడు,విశాఖలో 2169 టన్నుల చెత్త హీట్ అవుతుందని తెలిపారు..త్వరలో నెల్లూరు - గూడూరు, కాకినాడ - రాజమండ్రి మధ్యలో రెండు ప్లాంట్ లు,కడప,కర్నూలు అనంతపురం మధ్య ఒకటి ప్లాన్ చేస్తునట్లు మంత్రి నారాయణ చెప్పారు..గత ప్రభుత్వం చెత్త నిర్వహణ సరిగా చేయకపోవడంతో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త మిగిలిపోయిందన్నారు.. ఈ చెత్తలో 45 టన్నులు తొలగించామని...మరో 40 టన్నుల చెత్తను వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి మొత్తం తొలగిస్తామన్నారు...టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన వేస్ట్ టు ఎనర్జి ప్లాంట్లు నెలకొల్పి ఉంటే ఇంత పెద్ద ఎత్తున చెత్త ఉండేది కాదన్నారు మంత్రి..గత ప్రభుత్వంలో విధించిన చెత్తపన్నును కూటమి ప్రభుత్వం తొలగించిందని చెప్పారు... అమృత్ పథకం నిధులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వలేదని...ఆసియా డెవలప్ మెంట్ బ్యాంకు ఇచ్చే నిధులకు కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పనులన్నీ మధ్యలోనే నిలిచిపోయాయని విమర్శించారు.మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో రోల్ మోడల్ గా ఏపీని నిలబెడదాం- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం. రాష్ట్రంలో చెత్త తొలగింపు,వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు వెనుక జిందాల్ ప్లాంట్ల స్థాపన వెనుక చంద్రబాబు సారథ్యంలో మంత్రి నారాయణ కృషి ఎంతో ఉంది.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు సమర్ధవంతంగా పనిచేయడానికి కారణం మంత్రి నారాయణ. అయితే గుంటూరు, విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ప్లాంట్లు ప్రజలకు ఎలాంటిఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసారు..గత ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్త వదిలేసింది కాకుండా చెత్తపన్ను కూడా వేసిందన్నారు...ఏపీని మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్లో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు..భవిష్యత్తులో ప్రతి జిల్లాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటుదిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు పట్టాభి.



# సైనికుల సంక్షేమ సంఘం యూనియన్ లో పలాస క్యాంటీన్ ఇన్స్పెక్షన్

ప్రజాభూమి పలాస:

పలాస కాశీబుగ్గ మాజీ సైనికుల సంక్షేమ సంఘం యూనియన్ లో పలాస క్యాంటీన్ ఇన్స్పెక్షన్ బ్రిగేడియర్ ఎన్. వి నంజుండేశ్వర డిప్యూటీ జి ఓ సి తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా వారు వచ్చి క్యాంటీన్ ఇన్స్పెక్షన్ చేసి మాజీ సైనికులతో సమావేశమై మన ప్రాంతంలో ఉండే సైనికులు మాజీ సైనికులు వీరనారీమణులు వితంతువులు వాళ్ళ యోగక్షేమాలు తెలుసుకొని ఈ ప్రాంతంలో ఇంకా ఏమైనా డిఫెన్స్ కి సంబంధించిన వెల్ఫేర్ గురించిసహాయం చేయగలమని అడిగారు మా యూనియన్ తరపున కొన్ని విషయాలు తెలియజేశాము దానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అన్ని ఏర్పాట్లు చేస్తామని మాట ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పలాస క్యాంటీన్ మేనేజర్ టి కృష్ణారావు , వారి స్టాపు పలాస యూనియన్ అధ్యక్షులు ఇళ్ల మన్మధరావు ఉపాధ్యక్షులు బంగారు బారికి కార్యదర్శి ఇప్పిలి తాతయ్య సహాయ కార్యదర్శి బమ్మిడి బాబురావు కోశాధికారి ఉప్పాడ వెంకట్రావు మరియు యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి' పోస్టర్ ఆవిష్కరణ

-తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించిన నేతలు
-నేడు రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేక రైతుల పరిస్థితి దైన్యం
-దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్న రైతులు
-ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు వైయస్ఆర్ సిపి కార్యక్రమం
-ఈనెల 13న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు వినతిపత్రాలు
-మాజీమంత్రి, వైయస్ఆర్ సిపి గుంటూరుజిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
-రైతుల గోడు పట్టించుకోని మంత్రి మనోహర్
-దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులు
-మరోవైపు గిట్టుబాటు రేటు దక్కక మరింత నష్టం
-ప్రకృతి వైపరీత్యాలతో తక్కువ రేటుకే ధాన్యం అమ్మకాలు
-ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసింది
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి' పేరుతో రూపొందించిన పోస్టర్ ను తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు. మాజీమంత్రులు అంబటి రాంబాబు, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ లు లేళ్ళ అప్పిరెడ్డి, రుహుల్లా, మంగళగిరి వైయస్ఆర్ సిపి సమన్వయకర్త వేమారెడ్డి, మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నారాయణమూర్తి, నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ..."ఈ రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉంది. ఈరోజు మంగళగిరి నియోజకవర్గంలోని చిర్రావూరు, గుండిమెడ గ్రామాల్లో రాశులుగా పోసిన ధాన్యంను చూసి, రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారి ఆవేదన అర్థమయ్యింది.

ఈ ఏడాది అకాల వర్షాలు, వాయగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది. చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహర్ రైతుల వద్దకు వెళ్ళి ప్రతి గింజా కొంటానంటూ హామీ ఇచ్చారు. రైతులు ఫోన్ లో మెసేజ్ చేస్తే చాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నిజమని నమ్మిన రైతులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా, మెసేజ్ చేసినా పట్టించుకున్న వారే లేరు. - తక్కువ రేటుకే రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు 75 కేజీలకు రూ.1725 రూపాయల ధర ఎక్కడా ఇవ్వడం లేదు. తేమ శాతం ఉందని రూ.1300 కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం నిల్వ చేసుకునే పరిస్థితి లేదు, రోడ్ల మీద పోసుకుంటున్నారు. మళ్ళీ వాయుగుండం అనే వార్తలతో రైతులు భయంతో ఎంతో కొంతకు ధాన్యం అమ్ముకుంటున్నారు.

మా హయాంలో మద్దతు ధర కన్నా ఎక్కువకే అమ్ముకున్నారు వైయస్ఆర్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర కన్నా ఎక్కువకే రైతులు ధాన్యం అమ్ముకున్నారు. ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం. కనీసం పదిశాతం కూడా ధాన్యం కొనుగోళ్ళు చేయడం లేదు. దీనికి నిరసనగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్దకు వెళ్ళి వినతిపత్రాలు సమర్పించబోతున్నాం. చంద్రబాబు రైతు వ్యతిరేకి చంద్రబాబు రైతు వ్యతిరేకి. గతంలో రైతురుణమాఫీ చేస్తానని నమ్మించి అధికారలోకి వచ్చాడు. తరువాత రుణ మాఫీ చేయలేదు. వైసిపి ప్రభుత్వం రూ.13,500 రైతుభరోసా ఇస్తే, దానిని అన్నదాత సుఖీభవ పేరుతో 20,000 ఇస్తానని నమ్మించి మళ్ళీ అధికారంలోకి వచ్చాడు. ఆ హామీని అసలు నెరవేరుస్తాడో లేదో తెలియడం లేదు. ఇన్ పుట్ సబ్సిడీ లేదు, ఈ క్రాస్ అసలే లేదు. ఈ పరిస్థితిలో రైతుకు అండగా వైయస్ఆర్ సిపి నిలబడుతోందని" అంబటి అన్నారు.

# ఇప్పుడు సమయం ఆసన్నమైంది

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:

రైతాంగానికి అండగా నిలవాల్సిన సమయం వచ్చింది, వారి గొంతుకగా మనం ప్రభుత్వాన్ని నిలదీద్దామని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన పార్టీనాయకులతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ"ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ ఉందనే మెసేజ్ బలంగా వెళ్ళాలి, ప్రజా సమస్యలపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ మనం వారికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందిబరితెగించి వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై కలిసికట్టుగా పోరాడుదాంవైఎస్సార్సీపీ శ్రేణులంతా రైతాంగం వెంట నడవాలి అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే నుంచే అధికార తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సహా హామీలను వేటినీ నిలబెట్టుకోలేకపోయింది.వైయస్సార్సీపీ ప్రభుత్వంలో చేసిన పనులను, నెలకొల్పిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం నాశనం చేసింది. వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలను పూర్తిగా నాశనం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన పథకాలను వారికి అందకుండా చేశారు. డెలివరీ మెకానిజంను కూకటివేళ్లతో పెకిలించారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి గొంతు నొక్కుతున్నారు. కుట్ర పూరితంగా కేసులు నమోదు చేస్తూ భయానక వాతావరణం సృష్టించారు.ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా స్పందించాల్సిన సమయం వచ్చింది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా... ప్రజల పక్షంగా వారి తరపున నిలబడాలని పార్టీ నిర్ణయించింది.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అణిచివేతకు గురవుతున్నారు. వీటిపై చేపట్టబోయే కార్యక్రమాలను ఇప్పటికే పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అందరి సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగా డిసెంబరు 13, డిసెంబరు 27, జనవరి 3 వ తేదీలలో మూడు కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది.ఈ క్రమంలో రైతులకు సంబంధించి వారికి అండగా నిర్వహిస్తున్న కార్యక్రమం డిసెంబరు 13వ తేదీన చేపట్టాలని నిర్ణయించింది. రెండో కార్యక్రమం విద్యుత్ ఛార్జీల భారంపై డిసెంబరు 27న చేపట్టబోతున్నాం. వచ్చిన ఆరు నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం రూ.17వేల కోట్ల భారం ప్రజలపై మోపింది. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ... పెంచిన కరెంటు ఛార్జీలపై ర్యాలీ చేపట్టనున్నాం. అదే విధంగా ఫీజు రీయింబర్స్ మెంట్ పై ప్రభుత్వాన్ని నిలదీస్తూ జనవరి 3వ తేదీన మూడో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించాం. ఇప్పటికే 4 క్వార్టర్లు ఫీజు చెల్లించకపోవడంతో విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు తిరస్కరిస్తున్న నేపథ్యంలో వారికి అండగా ఈ కార్యక్రమం చేపట్టబోతున్నాం. మనం చేసిన మంచినంతా నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వ తీరును నిరసిస్తూ... ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమం చేపడుతున్నాం.మనం చేపట్టబోయే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ గట్టిగా తీర్మానం చేసింది. పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఎలాంటి రాజీ లేకుండా గ్రామస్థాయి వరకు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. డిసెంబరు 13న రైతుల తరపున పోరాడుతూ, ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రతిపక్షంగా వైయస్సార్సీపీ ఏ స్థాయిలోనైనా అండగా నిలబడుతుందన్న విషయం ఈ కార్యక్రమం ద్వారా చెప్పాలి. పార్టీ అంతా కలిసికట్టుగా చేపడుతున్న ఈ మొట్టమొదటి కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టేలా అందరూ ముందుకు రావాలి. ఆయా జిల్లాల్లో చేపట్టబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున శ్రేణులు, రైతులు తరలి వచ్చేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో పార్టీ కేడర్ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వెళ్లి ర్యాలీలో పాల్గొనడంతోపాటు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వాల"ని సజ్జల సూచించారు.

### ఏపీ హైకోర్టులో సజ్జలకు ఊరట...

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అగ్రనేత సజ్జల రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. సజ్జల రామకృష్ణారెడ్డిపై మరో రెండు వారాల పాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ కేసులో సజ్జల ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమను వేధిస్తున్నారని సజ్జల ఆరోపించారు. ముఖ్యంగా, తనపై 41ఏ నోటీసులకు అవకాశం లేని సెక్షన్లతో కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు. అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల కోర్టును కోరారు. ఈ పిటిషన్ పై ఉన్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు... గతంలో ఇచ్చిన ఆదేశాలను మరో రెండు వారాలు పొడిగించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# త్వరలో క్రిస్మస్ కానుక అందిస్తాం

## రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిపేసిన కమ్యూనిటీ హాల్స్ అన్నింటినీ పూర్తి చేస్తాం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**



రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. విజయవాడ నాలుగవ డివిజన్ వరలక్ష్మి నగర్ లో రూ. 80 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను మంగళ వారం మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ప్రారంభించిన కమ్యూనిటీ హాల్స్ ను జనరల్ నిధులతో పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు.. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామన్నారు.. ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించామన్నారు.. ఈ ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నామన్నారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామన్నారు.. స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... వరలక్ష్మి నగర్ లో 2014 లో రూ. 50 లక్షలతో చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పనులు ఆగిపోయాయన్నారు..

మేము అధికారంలోకి రాగానే తిరిగి పనులు ప్రారంభించి రూ. 80 లక్షల తో కమ్యూనిటీ హాల్ ను పూర్తి చేయడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్ దేవినేని అపర్ణ, డివిజన్ నాయకులు సంజయ్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు..

# యువ ప్రతిభా కృష్ణా తరంగం

- విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ప్రారంభమైన కృష్ణా తరంగ్-2024
- యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష
- ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**



యువతీయువకుల ఆనందోత్సాహాల తరంగాల మధ్య కృష్ణా విశ్వవిద్యాలయ కృష్ణా తరంగ్ - 2024 అంతర కళాశాలల యువజనోత్సవం మంగళవారం విజయవాడ, కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల (కేబీఎన్)లో ప్రారంభమయ్యాయి. ఈ నెల 12వ తేదీ వరకు జరిగే అంతర కళాశాలల యువజనోత్సవ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడారు.యువతలోని ప్రతిభాపాటవాలను వెలికితీసి ప్రోత్సహించేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ ఉత్సవాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలోనే స్కిల్ సెన్సస్‌కు శ్రీకారంచుట్టడం జరిగిందని.. యువతలోని నైపుణ్యాలు ఏంటనేవి నమోదు చేసి.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సుస్థిర ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు తగిన నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాల నైపుణ్యాలను కూడా పెంపొందించేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర ఏ 2047పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని.. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాలన్న తపనతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్‌ఛార్జ్) ఆర్.శ్రీనివాసరావు, రెక్టార్ ఎంపీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ కె.శోభన్‌బాబు, కృష్ణా తరంగ్ కన్వీనర్ డా. ఎం.కోటేశ్వరరావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ డా. జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# లింగ ఆధారిత హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

## రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**



నేడు ప్రతి ఇంట్లోను మహిళలు లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల తెలిపారు. విజయవాడ మారిస్ స్టెల్లా కాలేజ్ ఆడిటోరియం హాల్‌లో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ మహిళా కమిషన్ న్యూఢిల్లీ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ మధ్యాహ్నం సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి. వసంత బాల మాట్లాడుతూ పలు రకాలైన హింసలు మహిళు ఎదుర్కొంటున్నారని అందులో గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశంలో లైంగిక హింస, వరకట్న హింస, కించపర్చే హింస, మహిళల పట్ల క్రూరత్వం, మాన భంగాలు, వరకట్న మరణాలు, మహిళల అక్రమ రవాణా తదితరమైన ఉన్నాయని వాటిని అరికట్టాలన్నారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో మహిళలను పలు విధాలుగా హింసించటం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో హింసను మహిళలు ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపే విధంగా మరియు చట్టాలు, శిక్షలపై ఈ సదస్సులో అవగాహన కల్పించామన్నారు.మహిళా కమిషన్ మెంబర్ రుకియా భేగం మాట్లాడుతూ మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అవసరమైతే సైబర్ విభాగం ఇస్తున్న అత్యవస నెంబర్ 1930 ను ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని, వాటిని ఎవ్వరూ ప్రోత్సహించరాదన్నారు. అదేవిధంగా ఆపదలో ఉన్న మహిళలకు 112 ను ఉపయోగించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, వైద్య సదుపాయం, కౌన్సిలింగ్ లు వన్ స్టాప్ సెంటర్ల ద్వారా జరుగుతున్నాయన్నారు. మేరిస్ స్టెల్లా కాలేజ్ ప్రిన్సిపాల్ సిస్టర్ జసింతా క్వాడ్రస్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకుని హింసకు గురికాకుండా మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. ఏవైనా అనుకోని సమస్యలు వచ్చినప్పుడు వాటిని ధైర్యంగా కాలేజీ విద్యార్థినులు పరిష్కరించుకోవాలన్నారు. కృష్ణా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎన్. ఉష మాట్లాడుతూ మగవారితో సమానంగా హక్కులను అందిపుచ్చుకుని బాలికలు స్వయం శక్తిగా ఎదిగి తమను తాము నిరూపించుకోవాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్, సెర్ప్ ప్రతినిధి రాజేశ్వరి, వివిధ ఎన్జీవో ప్రతినిధులు సూయజ్, విద్యా కన్న, వివిధ మహిళా ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

# రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.- మంత్రికి వినతి పత్రాలు అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**ప్రజాభూమి ఏలూరు,**



ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీ రైల్ భవన్లో మంగళవారం జరిగిన సమావేశం సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మంత్రికి వినతి పత్రాలు అందజేశారు.రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ గుడివాడ జంక్షన్, నూజివీడు, మధిర మీదుగా నూజివీడు పట్టణం, విస్సన్నపేట మధ్య కొత్త రైలు మార్గాన్ని మంజూరు చేయాలని, 96 కి.మీ పొడవైన ఈ లైన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ముఖ్యమైన లింక్‌గా ఉపయోగపడుతుందని, మచిలీపట్నం పోర్ట్, ఇండియా కోల్ ఫీల్డ్స్ (నూజివీడు అసెంబ్లీలో ఓపెన్ కాస్ట్), కొత్త ఏపీఎస్ఐఐడీసీ సెజ్ నుండి తలెత్తే ట్రాఫిక్ సమస్య అధిగమించడం కోసం ఈ రైల్వే లైన్ దోహదం చేస్తుందని, ఆక్వా ఫీడ్ కంపెనీలు, మామిడి మరియు మామిడి ఉత్పత్తుల ఎగుమతి, వరి తృణధాన్యాలు వంటి అనేక వ్యవసాయ ఉత్పత్తులు, చేపలు, ఆక్వా అవసరాలు వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నందున రాబోయే సాధారణ బడ్జెట్ 2025లో కొత్త రైల్వే లైన్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. నూజివీడు రైల్వే స్టేషన్ ఆధునీకరణలో భాగంగా ప్రయాణికుల వెయిటింగ్ రూమ్, జనరల్ వెయిటింగ్ హాల్, డిప్యూటీ ఎస్ ఎస్ గది, వెయిటింగ్ లాంజ్,, ప్లాట్‌ఫారమ్- 1, 2లో మరుగుదొడ్ల నిర్మాణం, ప్లాట్‌ఫారమ్‌లు- 1, 2లో లిఫ్టల ఇన్‌స్టాలేషన్, కూర్చునే బెంచీలు, ప్లాట్‌ఫారమ్ 2లో 24 గంటల టిక్కెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎంపీ విన్నవించారు. నూజివీడు ప్రాంత ప్రజలు విశాఖపట్నం, హైదరాబాద్, వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించడానికి వీలుగా నూజివీడు రైల్వేస్టేషన్‌లో ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైల్ ని నిలిపివేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. సత్తుపల్లి మీదుగా భద్రాచలం-కొవ్వూరు బ్రాడ్ గేజ్ మార్గాన్ని మంజూరు చేయాలని, 2012-13 ఆర్థిక సంవత్సరంలో 50% వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రైల్వేలైన్ ప్రతిపాదించారని, రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే ఈ రైల్వే లైన్ వల్ల విశాఖపట్నం- హైదరాబాద్‌ల మధ్య దూరం 150 కిలోమీటర్ల మేర తగ్గుతుంది, నాలుగు ఎస్సి, మూడు ఎస్టీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని, ఈ రైల్వే లైన్ మంజూరులో నెలకొన్న జాప్యం వల్ల ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం ప్రతి ఏటా పెరుగుతోందని, ఈ నేపథ్యంలో డిపిఆర్ సవరించడానికి ఉత్తర్వులు జారీ చేస్తూ, కొత్త రైల్వే లైన్ వేయడానికి ప్రత్యామ్నాయ పద్ధతులు పరిశీలించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.నరసాపురం జంక్షన్ నుండి నడుస్తున్న ఈ రైళ్లను మొఖసకలవపూడిలో ఆపాలని, చేబ్రోలు రైల్వే స్టేషన్‌లోని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, పైన పేర్కొన్న రైళ్లకు చేబ్రోలు, నూజివీడు, అత్తిలి, మొఖసకలవపూడి వద్ద హాల్ట్ అందించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రిని కోరారు.

# ట్రైబల్ అఫైర్స్ సెంట్రల్ మినిస్టర్ దృష్టికి గిరిజనుల సమస్యలు

## ఢిల్లీలో కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన “అనంత” ఎంపీ

**న్యూ ఢిల్లీ/ ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**

ఆంధ్రప్రదేశ్, అలాగే రాష్ట్రంలోని అనంతపురము జిల్లాలో షెడ్యూల్ ట్రైబ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలపై ట్రైబల్ అఫైర్స్ సెంట్రల్ మినిస్టర్ జువల్ ఓరం దృష్టికి అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ తీసుకెళ్లారు. మంగళవారం ఢిల్లీలో ట్రైబల్ మినిస్ట్రీ సెంట్రల్ మినిస్టర్ను ఎంపీ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖలో అమలు కావలసిన కేంద్ర పథకాలను, కార్యక్రమాలను త్వరగా అమలు చేయాలని, వారి సంక్షేమానికి నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై మంత్రితో చర్చించారు.

**వాల్మీకి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సహకరించండి :**

ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయ సామాజికవర్గానికి సంబంధించి చాలా కాలంగా నలుగుతున్న సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నామని, కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ,



షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చడంలో జాప్యం జరుగుతోందని, దీనివల్ల వాల్మీకి బోయలు ఆర్థికంగా, విద్యావరంగా, ఉద్యోగపరంగా నష్టపోతున్నారని, త్వరితగతిన కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ కోరారు. దీంతో స్పందించిన మంత్రి.. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో సానుకూలత ఉందని, త్వరలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు.


**డి ఎ జేజి యు ఏ పథకం అమలు చేయండి :**

ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (డి ఎ జేజి యు ఏ) పథకాన్ని దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేయాలని ఎంపీ కోరారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా వారి గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు, రోడ్డు కనెక్టివిటీ, టెలి కమ్యూనికేషన్, స్కూల్స్, అంగన్వాడి సెంటర్, హెల్త్ సెంటర్స్, నీటి వసతి వంటి అనేక సౌకర్యాలు అందుతాయన్నారు. తద్వారా గ్రామాల అభివృద్ధి చెంది, గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని మంత్రికి తెలియజేశారు.ఈ పథకం అమలుకు ఇండియాలో ఉన్న ఎస్టి గ్రామాలను ఎంపిక చేశారని, ఆంధ్రప్రదేశ్లో 18 జిల్లాల్లో , 878 గ్రామాల్లో 6.55 లక్షల ప్రజలకు ఉపయోగపడుతుందని ఎంపీ వివరించారు. ఈ పథకానికి సంబంధిన నిధులు విడుదల చేయాలని, పెండింగ్ అప్రూవల్స్ వేగవంతం చేయాలని, రోడ్ మ్యాప్ తయారు చేయాలని, తద్వారా కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు మెరుగు పడతాయని, ఈ పథకంపై అధికారులు దృష్టి పెట్టాలని మంత్రికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలు అభివృద్ధి చేయాలని, పై వాటి ద్వారానే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరగడానికి సాధ్యమవుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**ప్రజా భూమి జగ్గంపేట**

నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది.ఈ రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాస్,దొడ్డా శ్రీను, గోకేడ ప్రసాద్,మొగిలి



గంగాధర్,కాయల మణికంఠ, పాలెం బాబీ, అడబాల వీరబాబు, కనకరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజా నాయకుల దందాలకు ఖాతాలు తెరువ బడ్డాయా......?

- ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు గడుస్తున్న అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే...
- అప్పుడే కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు
-ఇది ఆయా పార్టీల ఉన్నత నాయకుల తీసుకుంటున్న నిర్ణయమా.....?
-యధా రాజకీయం సదా ఎమ్మెల్యేలు బ్రష్టు పట్టిస్తున్న చోటా మోటా నాయకులు వ్యవహారం.
-కూటమి ప్రభుత్వం కన్నా వైసిపి ప్రభుత్వం మిన్న
- ప్రజల్లో వస్తున్న మార్పు గమనించలేకపోతున్న కూటమి ప్రభుత్వం

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**

కోటి ఆశలతో ఎదురు చూస్తున్న కూటమి ప్రభుత్వంపై ఆరు నెలలు గడుస్తున్న ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక ఈ సారికే మనం ఎమ్మెల్యే ఎంపీగా లేక ఎమ్మెసి గా పని చేస్తాము. ఈ అవకాశాన్ని దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనలతో ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు తమ తమ పరిధిలో ఉన్న నియోజకవర్గాలలో ఉన్న మండలాలలోనూ ఏదో ఒకరిని చోటామోటా నాయకులను ఏర్పాటు చేసుకొని అప్పుడే ఖాతాలను ప్రారంభించారు. చీపురు పుల్ల నుండి విమానం వరకు అయ్యే ఖర్చులను ప్రజల నుండి దళారుల నుండి నాయకుల నుండి కార్యకర్తల నుండి ఖాతాలు తెరిచి దందాలకు శ్రీకారం చుట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎన్నికలలో వాగ్దానాలను చేసి వాటి నెరవేర్చేందుకు తల మొలకలు అవుతుండగా కాకినాడ జిల్లాలోని ప్రతి ఎమ్మెల్యే వారి పరిధిలోని ఆయా మండలాలకు చెందిన చోటా మోటా నాయకులకు ఆయా దంతాలు నిర్వహించు కునేందుకు ద్వారాలు తెరిచారని ప్రజలు అప్పుడే ఆక్షేపిస్తున్నారు. రహదారుల మరమ్మతు నుండి గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం గ్రామ పంచాయతీల అభివృద్ధి నుండి ఆర్ అండ్ బి రహదారులను నిర్మాణం ప్రైవేటు ఫ్యాక్టరీ ఏర్పాటు నుండి వాటి నుండి వచ్చే ఉత్పత్తుల వరకు భూ సంబంధ పరిష్కారాల నుండి భూ కబ్జాల వరకు పేద ప్రజలకు అందించే నిత్యవసర సరుకుల నుండి కేంద్ర ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం వరకు ఒకటేటి అనేక రకాలుగా మధ్య వత్తులు దళారీలు కొన్నిచోట్ల అయితే స్వయంగానే ప్రజాప్రతినిధులు ఈ వ్యవహారాల్లో చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా తన నియోజకవర్గంలో సొంత నిధులు గ్రామపంచాయతీలకు హెచ్చించి వాటి అభివృద్ధికి ఆ నిధులను పంపిణీ చేయగా పలు గ్రామపంచాయతీలో రాబందుల వలె మధ్య వత్తులు చోటామోటా నాయకులు దళారీలు వాటాలు పంచుకొని నాణ్యతలేని పనులను నిర్మాణం చేస్తున్నారని ఆ ప్రాంత ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేకాక చుట్టుపక్కల ఉన్న నియోజకవర్గాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న అసలు నెరవేరకముందే ఇలాంటి అసంతృప్తి సెగలు బయటకు రావడంతో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వము పేద ప్రజలకు ప్రతి నెల ఏదో విధంగా నిధులను కేటాయించి ఆదుకునేదని ప్రస్తుత ప్రభుత్వం పేదల పట్ల కనీసం మెల్ల కన్నేనా వేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు అమ్మ దీవెన, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయము, మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయడం, పావలా వడ్డీ నిధులను విడుదల చేయడం, పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలను పొందిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక కేవలం పెన్షన్ పెంచడంతో సరిపెట్టుకొని చేతులు జరుపుకుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్క రహదారి కూడా కొత్తగా నిర్మించిన పాపాన పోలేదు సరి కదా ఉన్న రహదారులను కనీసం మరమ్మతులు చేసేందుకు నిధులు విడుదల చేసిన సొమ్ముని ఈ ప్రజా నాయకులు నాకింత అంటే నాకింత అని పోటాపోటీగా పక్క పక్కన ఉన్న నియోజకవర్గ శాసనసభ్యులు పోటీపడుతున్నట్లు ప్రజల్లో విమర్శలు గుప్పుమంటున్నాయి. దీనితో ఆయా ప్రాంతాల్లో రహదారులకు మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న ఆశలు పై నీళ్లు జల్లినట్లుగా ఉంది.పలు నియోజకవర్గలాల్లో ఇదే ఈ లోకలుకలు వినబడుతున్నట్లు ప్రజలు పరిశీలకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు రాజకీయం ఉన్నత నాయకులు ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని వెనువెంటనే విమర్శ ఆత్మ విమర్శ తో చర్చలు జరుపుకొని స్వచ్ఛమైన పాలనకు అభివృద్ధిలో పారదర్శనకు తమ నాయకులతోపాటు చోటామోటా నాయకులు మధ్యవరత్తులకు హితవు చెప్పి పరిస్థితిని చక్కదిద్దాక పోతే మరో ఆరు నెలలకు పోయిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తే కూటమిలో ఉన్న రాజకీయ పార్టీలు చిత్తుచిత్తుగా ఓడిపోయే ప్రమాద పరిస్థితిని కొని తెచ్చుకున్నట్లు అవుతుందని పలువురు పరిశీలకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మరి బరితెగించి ప్రతి వ్యవహారంలోనూ తమదైన శైలితో ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ తమ స్వలాభ్యాక్షతో వ్యవహరిస్తున్నారని ఈ వ్యవహారంపై ముఖ్య నాయకులు కళ్ళు తెరిచి తమ దేగ కన్నును ప్రత్యేక నిఘా వర్గాల ద్వారా సమాచారాన్ని సేకరించి చక్కదిద్దకోకపోతే ఆయా పార్టీల అడ్రస్ గల్లంతయ్యే ప్రమాదం ఎంతో దూరంలో లేదని వారు వివరిస్తున్నారు

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి భీమవరం

భీమవరం జువ్వలపాలెం రోడ్డులోని పువ్వుల దుకాణాలను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పువ్వులు కొనేందుకు పువ్వులు అడగ్గా క్యారీ బ్యాగులో పువ్వుల్ని వేసి ఇవ్వడంతో దుకాణ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంలో ఉండగా ప్లాస్టిక్ కవర్లు ఎందుకు వాడుతున్నావు అని గట్టిగా నిలదీశారు. ప్లాస్టిక్ వాడిన, అమ్మిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని భారీ జరిమానా, ఐదు సంవత్సరములు జైలు శిక్ష విధించటం జరుగుతుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్థాలు జరుగుచున్నాయని ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేదించబడిందని ఇకపై తినుబండారాలు షాపులు, హెూటల్స్, ప్లాస్టిక్ కవర్లు స్వీట్ షాపులు, ఫ్లవర్ డెకరేషన్ షాపులు తదితర షాపులు తరచూ తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. తనిఖీల్లో ప్లాస్టిక్ వాడుతున్నట్లు నిర్ధారణ అయితే వారికి భారీ జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## విద్యార్థికి వినికిడి యంత్రాన్ని అందజేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి భీమవరం

విద్యార్థులు చదువుపై దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలు కు వెళతారని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2024డిసెంబర్ 7న తణుకు జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్ టీచర్ ఆత్మీయ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో పదవ తరగతి చదువుతున్న బి.రామ్ చరణ్ వినికిడి సమస్యతో బాధపడుతున్నాడని, వినికిడి యంత్రం అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వెంటనే విభిన్న ప్రతిభావంతుల కార్యాలయానికి మాట్లాడి వినికిడి యంత్రాన్ని తెప్పించి జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా రామ్ చరణ్ కు అందజేయడం జరిగింది. బాగా చదివి పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## పత్తి పంట ఫల సాయం సేకరణ, నిల్వలో జాగ్రత్తలు అవసరం

### - మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ప్రతి పంట ఫలసాయం సేకరణ, నిల్వలో జాగ్రత్తలు అవసరమని మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు అన్నారు. మండలంలోని అంతర్వేది గూడెం, విప్పలపాడులలో మంగళవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వరి , ప్రతి ,వేరుశనగ వంటి పంటలు కోతలు జరుగుతున్నాయని అదేవిధంగా రబీ సీజను సంబంధించి మొక్కజొన్న, పొగాకు మినుములు, పెసర్లు వంటి పంటలు నాట్లు వేయటం జరుగుతుందని తెలిపారు . ప్రస్తుతం మొక్కజొన్న , వరి మినుము, పెసర వంటి పంటలకు పంటల భీమా చేయించడం జరుగుతుందని రైతులకు వివరించారు. అనంతరం రైతులతో కలిసి పత్తి పంటను పరిశీలించి ప్రతి తీయుటలో జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఎండిన ఆకులు, ఇతర చెత్త కలవకుండా ప్రత్తిని తీయాలని, తీసిన ప్రత్తిని నీడలో ఆరబెట్టి నిల్వ చేయాలని సూచించారు. ప్రత్తి నాణ్యత ముఖ్యంగా పింజం పొడవు, పింజం గట్టితనం, పరిపక్వత మీద ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ సహాయకులు ఉదయభాను, రాజు, గ్రామ రైతులు హాజరైనారు.

## అర్హులైన గిరిజనులకు సత్వరమే ఉపకరణాల అందిస్తాం

ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం




అర్హులైన గిరిజనులకు సత్వరమే అందించటానికి తగిన ఏర్పాట్లు చేయాలని ట్రైకర్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు రివ్యూ మీటింగ్లో గిరిజన సమస్యలు పై అధికారులతో చర్చలు జరిపారు. వ్యవసాయం పరికరాలు, 4 చక్రాల వాహనాలు, గోకుల షెడ్లు మొదలగు అంశాలు గురించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం పై విచారణ

ప్రజాభూమి,టి.నరసాపురం.




మండలంలోని బొర్రంపాలెం గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం విచారణలో భాగంగా మంగళవారం డి.ఎల్. పి.ఓ. ఈ. ఓ.పి.ఆర్.డి ,మరియు సెక్రటరీ ,సచివాలయం వి.ఆర్.ఓ.లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పిర్యాదు దారుడైన గుండె పాండురంగ తో కలసి ఆక్రమణకు గురి కాబడిన సాయి నగర్ వాటర్ ట్యాంక్ స్థలం,బల్క్ మిల్క్ సెంటర్ స్థలం మరియు సూరంపూడి గ్రామంలో బొమ్మగాని బాలకృష్ణ పొలం నుండి వడ్లాని వెంకటేశ్వరావు పొలం వరకు గ్రావెల్ రోడ్ పొయ్య కుండా పోసినట్లు బిల్లులు చేసుకున్న రోడ్ ను పరిశీలించారు.వీటిపై త్వరిత గతిన నివేదికలు తయారు చేసి డి.పి.ఓ పంపిస్తామని 200 పేజీల నివేదికలు తయారు చేశామని వాటిని డి.పి.ఓ కి అందజేస్తామని పాండురంగ తో చెప్పినట్లు తెలిపారు

## ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజా భూమి,కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు పొలిటికల్ సైన్స్ విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు హక్కుల యొక్క ప్రాధాన్యత వివరించారు. అనంతరం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకురాలు ఎం ఉషారాణి ప్రసంగిస్తూ మహిళల హక్కులు గురించి వివరించడంతో పాటు మహిళల రక్షణ కోసం చేసిన వివిధ చట్టాలను వివరించారు. అనంతరం పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకుడు ధారావతు మల్లేష్ ప్రసంగిస్తూ ప్రతీ ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, హక్కులు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, ఉమ, సిబ్బంది కుమార్ రాజాతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## హేలాపురి బాలోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంఈవో పి వెంకట్రావు

ప్రజా భూమి, ద్వారకాతిరుమల

జనవరి 24,25 తేదీలలో ఏలూరులోని వట్లూరు దగ్గర సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో జరిగే హేలాపురి బాలోత్సవం ఐదవ బాలల పండుగ పోస్టర్ ను మండల విద్యాశాఖ అధికారి పి. వెంకట్రావు ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అవగాహన నిమిత్తం స్థానిక పంగిడిగూడెం హైస్కూల్లో మంగళవారం ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1నుండి 10వ తరగతి విద్యార్థులకు సబ్ జూనియర్, జూనియర్ సీనియర్లకు విద్యా,సాంస్కృతిక విభాగాల్లో పోటీలు జరుగుతాయని ఆసక్తి ఉన్న విద్యార్థులను బాలోత్సవ పోటీలకు సిద్ధం చేయవలసిందిగా వారు కోరారు. పంగిడిగూడెం హైస్కూల్ తెలుగు పండిట్ డాక్టర్ మద్దాల పెద్దిరాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం ద్వారకాతిరుమల మండలంలోని విద్యార్థులు కూడా పాల్గొనే అవకాశం కల్పించాలని ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం,హేలాపురి బాలోత్సవం కమిటీ వారిని ప్రత్యేకంగా ప్రాతినిధ్యం చేయగా వారు సానుకూలంగా స్పందించారు. ఈబాలోత్సవంలో పాల్గొనే అవకాశం కల్పించారని కమిటీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ



అవకాశం మండలంలోని ఆసక్తి కలిగిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపయోగించవలసిందిగా కోరారు. ప్రవేశం ఉచితం అని మరిన్ని వివరాలకు,దరఖాస్తులకు పంగిడిగూడెం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు పెద్దిరాజును 8309213457 చరవాణిలో సంప్రదించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు కె.రమేష్,పి.ప్రభాకర రావు కనకరాజు,మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిందు సేద్యానికి ప్రభుత్వం డ్రిప్పులు అందజేస్తుందని ప్రతి రైతుల వినియోగించుకోవాలి.

### - మండల వ్యవసాయ అధికారి

ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలోని వల్లంపట్లలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి డివిజనల్ వ్యవసాయ అధికారి నాగ కుమార్ మండల వ్యవసాయ అధికారి బి సుమలత పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు రైతులతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మొక్కజొన్న పంటలకు ఇన్సూరెన్స్ ఈ నెల 15వ తేదీ లోపు చెల్లించాలని అలాగే పంట నమోదు కౌలు రైతుల కార్డులకు నమోదు చేయించుకోవాలని సూక్ష్మ బిందు సేద్యం ప్రోత్సహించుటకు రైతులకు ప్రభుత్వం డ్రిప్పులు అందజేస్తుందని కనుక ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందించే పథకాలు గురించి వివరించారు భూసార పరీక్షలు పచ్చిరొట్ట ద్వారా భూసారాన్ని పెంపొందించే వివరాలను రైతులకు తెలియజేశారు ఈ సందర్భంగా రైతులు తమకు ఎరువులు సూక్ష్మ ఎరువులు అయినటువంటి జింకు



మెగ్నీషియం బోరాన్ వంటివి రైతు కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వి. నీల మణికంఠ, పశు సంవర్ధక సహాయకులు యు. అశోక తేజ మాజీ సహకార సంఘ అధ్యక్షులు పేరు బోయిన శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నాయకులు చవల అప్పలరాజు, వేణు,పరసాశ్రీను జనసేన నాయకులు సత్యనారాయణ బిజెపి నాయకులు వి. అయ్యప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు అండగా మేముంటాం (సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె రామకృష్ణ)

ప్రజాభూమి, వి.ఆర్.పురం/ వేలేరుపాడు

రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల్లో అందరికన్నా ఎక్కువ నష్టాల్లో మునిగి తేలుతున్న వారు ఎవరైనా ఉన్నారంటే పోలవరం నిర్వాసితులేనని, పోలవరం నిర్వాసితులకు అండగా మేము ఉంటామని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ నిర్వాసిత ప్రలకు అభయమిచ్చారు. ఏలూరు జిల్లా వేలేర్ పాడు గ్రామం వద్ద పోలవరం నిర్వాసిత 7 మండలాల ప్రజల సదస్సును మంగళవారం వేలేరుపాడు మండల సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర సిపిఐ నాయకులు సదస్సును నిర్వహించారు. జరిగిన పోలవరం నిర్వాసితుల భారీ బహిరంగ సభలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నాయకుల ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు ప్రతి ఏట గోదావరి వరదలకు నానా అవస్థలు పడుతున్నారనీ, నేడు రాష్ట్రంలో పోలవరం నిర్వాసితులకు జరుగుతున్నటువంటి అన్యాయం ఎవరికీ జరగటం లేదని ఆయన అన్నారు. జీవనాడి అయినా పోలవరం నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అమరావతి పోలవరం రెండు కళ్ళు అని చెబుతున్నారని, అమరావతి నిర్వాసితులను ఆదుకుంటున్నావు కానీ పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు ఈ ఏడు మండలాలను ఏపీలో కలిపిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేస్తానని అన్నారు, అన్నట్టుగానే కలిపారు, కలిసేటట్లు చేశారు కాబట్టి ఈ పోలవరం ప్రాజెక్టు సార్థకం అవుతుందని చెబుతున్నారు. మీరు ఎవరినైతే ఏపీలో కలిపారో



వాళ్లను గంగలో కలుపుదాం అనుకుంటున్నారా అమరావతి రైతులకు ఇచ్చిన ప్రాధాన్యత కనీసం 10% పోలవరం నిర్వాసితులకు ఇచ్చారా అని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మేము మీకు అండగా ఉంటామని, ఈనెల 15, 16 తేదీల్లో విజయవాడలో జరిగే సిపిఐ రాష్ట్ర సమావేశాల్లో పోలవరం నిర్వాసితుల సమస్యలు ప్రధాన ఎజెండాగా పెట్టుకొని ముందస్తు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ సమస్య మీద ఇప్పటినుంచి ఈ సమస్య మాది, మన అందరిదీ అని అమరావతియే కాదు, ఢిల్లీలో కూడా పోరాడతామని, అందరూ ధైర్యంగా ఉండాలని మా పోరాటాల్లో పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో ముఖ్యంగా గుర్తించిన పలు సమస్యలు చెప్పాలంటే, ప్రధానంగా మండలం యూనిటిగా తీసుకొని భూసేకరణ చేయాలనీ, అదే విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలనీ, అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా ప్రకటించిన వారిని తిరిగి నిర్వాసితుల జాబితాలో చేర్చాలనీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ఇంటి నష్టపరిహారం కూడా ఒకేసారి ఇవ్వాలనీ, గిరిజనుల భూమి ముంపునకు గురయితే భూమికి భూమి యిచ్చే భూములు వివాదాస్పదములు లేని భూములు ఇవ్వాలనీ, పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో నిర్మిస్తున్న 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, పవర్ ప్రాజెక్టులో ప్రతి నిర్వాసిత కుటుంబానికి అర్హతలను బట్టి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, పరిహారమిచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలనీ, గిరిజనులు వలస గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు కూడా జిరాయితి భూములు మాదిరిగానే 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలనీ, ఆర్ అండ్ ఆర్ కాలనీలు పిచ్చుక గూళ్ళు మాదిరిగా కాకుండా ఐదు సెంట్లు స్థలములో ఇంటి నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలనీ, ఇంటి స్ట్రక్చర్ వాల్యూ లిస్టులలో నుండి తొలగించిన వారిని తిరిగి చేర్చి, నష్టపరిహారం ఇవ్వాలనీ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళనున్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎమ్ డి మునీర్, సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, జాతీయ సమితి సభ్యురాలు కామ్రేడ్ అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు( యేసు), కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీను, డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహనరావు, సీనియర్ నాయకులు సూర్య చంద్రరావు, సురం వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల ఉభయ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్, ఆరోగ్య శాఖల మధ్యలో నలుగుతున్న ఏఎన్ఎంలు

### గ్రామ సచివాలయం ఏ ఎన్ ఎం లను పీహెచ్ సి లలో కలిపివేయండి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చింతూరు డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి బి శశికళ అధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. అనంతరం డివిజన్ సహాయ కార్యదర్శి బి శశికళ మాట్లడుతూ మండల పరిధిలో ఉన్న గ్రామ సచివాలయం ఏ ఏమ్ ఏమ్ లకు గ్రామ పంచాయితీ సెక్రెటరిలు మెడికల్ డిపార్ట్మెంట్ పనులతో పాటు అదనంగా వేరే పనులు చేపిస్తున్నారు. పించన్లు పంపిణి కార్యక్రమాలు, ఇంటి సర్వేలు, ఇతర పనులు లాంటివి చేపిస్తున్నారు, ఒకవేళ చెయ్యను అంటే జీతాలు ఆపేస్తామని అంటున్నారు, దాని వలన మా ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ కి సంబంచిన కొన్ని పనులు చేయలేక పోతున్నాము, వాక్సినేషన్ కార్యక్రమాలు ఏ ఎన్ సి-పి ఎన్ సి ల గృహ సందర్శన, ఎన్ సి డి-సి డి సర్వేలు, ఆర్ బి ఎస్ కె స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్, ఆన్లైన్ ఆప్ లు, రిపోర్టింగ్, ఫీల్డ్ విజిట్స్ ఇలా చాలా రకాల పనులు చేయడానికి



ఇబ్బంది కలుగుతుంది దిని వలన వైద్య ఆరోగ్య శాఖ పై స్థాయి అధికారుల నుండి కింది స్థాయి అధికారుల నుండి మేము చాలా ఇబ్బందులు మరియు ఒత్తిడికి గురి అవుతున్నాము, మా పరిస్తితులను తెలుసుకొని ఎమ్.టి.కృష్ణ బాబు స్పెషల్ చీఫ్ సెక్రటరి టు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు మరియు ఏ పి, ఆఫీస్ ఆఫ్ ది కమీషనర్ ,హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, అమరావతి వారు జిల్లా కలెక్టర్స్ మరియు డి ఏమ్ హెచ్ ఓ లకు ఏ ఏమ్ ఏమ్ లకు వేరే పనులు చేపించవద్దు అని ఆర్డర్స్ పంపించియున్నారనీ అన్నారు. ఆ ఆర్డర్స్ అమలు చేసి మా మెడికల్ డిపార్ట్మెంట్ పనులు మేము స్వేచగా చేసుకొనే అవకాశం కల్పించాలని ఈ విషయాన్ని గ్రామ సచివాలయం కార్యదర్శులకు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ పురం మండల గ్రామ సచివాలయం ఏ ఏమ్ ఎం లు కె అమ్మాజీ, కె పార్వతి, హరిణి, భీభమ్మ, శ్రీవిద్య, రోజా తదితరులు పాల్గొన్నారు.

## తామరాడ గ్రామంలో రెవెన్యూ సదస్సు

ప్రజాభూమి, జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంగ్రామంలో ఆంజనేయస్వామి గుడి దగ్గర ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ గవర్నమెంట్ వచ్చిన వెంటనే గత ప్రభుత్వం అడ్డగోలుగా చేసినటువంటి భూరక్ష చట్టాన్ని రద్దుచేసి భూమి మీద పూర్తి హక్కును రైతులకు కలుగజేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే ఈ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఉన్నటువంటి సమస్యలకు సత్వర పరిష్కారం అందజేయడం కోసం, ప్రజల వద్దకు పాలన తీసుకురావాలన్న అంశంతో అన్ని గ్రామాల్లోని రెవెన్యూ సదస్సులు పెడుతున్నామని , అలాగే రెవెన్యూ సదస్సులో తన యొక్క భూ సమస్యలు రెవెన్యూ సమస్య లను ఎమ్మార్వో గారి దృష్టికి ఇక్కడ వచ్చినటువంటి అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులు అయిన 45 రోజుల్లోపు సమస్య పరిస్కారం చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి


## స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

- స్పార్క్ ఫౌండేషన్ చీఫ్ సాయి సందీప్





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని యర్రవరం గ్రామంలో గల విజ్ఞాన్ జ్యోతి జూనియర్ కళాశాల నందు మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన ఉండాలని చీఫ్ సాయి సందీప్ అన్నారు.,ప్రతి ఒక్కరూ వారి హక్కులను కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో మానవ హక్కుల దినోత్సవం స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహింస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ పై అవగాహన,మానవ హక్కుల దినోత్సవ ప్రతిజ్ఞను 100 మంది విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా సమాజంలో అందరికీ అవగాహన కలిగించేలా ఏలేశ్వరం ఎర్రవరం ఆర్ అండ్ బి రహదారిపై మానవహారం నిర్వహించి అక్కడ ఉన్నవారితో మానవ హక్కుల కోసం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్ మాట్లాడుతూ స్పార్క్ ఫౌండేషన్ బృందం రాష్ట్రంలో ఉన్న అన్ని కళాశాలల్లో, యూనివర్సిటీల్లో మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తుంచేలా ఐక్యరాజ్య సమితి ఆమోదించిన డిసెంబరు 10 తేది న ప్రతి ఏడాది మానవ హక్కుల దినోత్సవంగా జరుపు కుంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్పార్క్ కోఆర్డినేటర్ ఆదిత్య,విజ్ఞాన జ్యోతి కాలేజ్ కరస్పాం డెంట్ వెంకట రమణ,నాగేశ్వరరావు అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి సుబ్రమణ్యంపై బీసీ నేతల ఆగ్రహ జ్వాల

## నీవేంటీ నీ స్థాయి ఏంటీ గర్జించిన కరెళ్ళ గణపతి

ప్రజా భూమి తుని



అజాత శత్రువు,స్థిత ప్రజ్ఞుడు యనమల రామకృష్ణుడు.ఆయన వ్యూహంతో తెలుగు దేశం పార్టీ సంక్షోభాలను ఎదురొడ్డి ఎన్నెన్నో విజయాలు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. అలాంటి రాజనీతిజ్ఞుడిపై రెడ్డి సుబ్రమణ్యం తన స్థాయి మించిన వ్యాఖ్యలు చేయడంపై బీసీ సంఘాలు భగ్గుమంటున్నాయి. ఆదిపత్య అగ్రకులాల మెప్పుపొందాలంటే పొందవచ్చు గాక ..అంతేకాని రాజ్యాంగ,చట్టాన్ని తు.చ.తప్పకుండా పాటించి అంబేద్కర్ పూలే ఆశయ స్ఫూర్తితో పయనిస్తున్న యనమలపై ఎందుకిలా నీలాపనిందలయ్యా... సుబ్రమణ్యా అంటూ బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.తుని కూటమి కార్యాలయంలో బీసీ నేత కరెళ్ళ గణపతి, శెట్టి బలిజ నాయకులతో కలిసి రెడ్డి సుబ్రహ్మణ్యంపై దుమ్ము దులిపారు యనమల నీడలో ఎదిగిన నాయకులే ఇలా వికృతికర వ్యాఖ్యలు వెనుక ఆదిపత్య అగ్రకులాల జాడ్యం జడలు విప్పిందని కరెళ్ళ సుబ్రమణ్యంపై కారాలు మిరియాలు నూరారు యనమల మేధాసంపతితో తెలుగు దేశం పార్టీ ఎన్ని ఒడుదుడుకులనుఅధిగమించిన వైనాలు,సాధించిన విజయాలు పిల్ల కుంకలకు ఏమి తెలుస పేర్కొన్నారు.సమావేశంలో పాలిక శ్రీను,తుట్టా నాగు,మేడిశెట్టి తాతాజీ,తోలెం ప్రసాద్,పూడి అప్పారావు,దారా వీరబాబు,రంగాల శ్రీనివాసరావు,గెద్దాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## సానా సతీష్ నామినేషన్ కి తరలి వెళ్లిన ప్రత్తిపాడు టిడిపి శ్రేణులు

ప్రజాభూమి శంఖవరం :



రాష్ట్రం నుండి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు కూటమి అభ్యర్థులు ఖరారయ్యారు. టిడిపి నుంచి సానా సతీష్ ను రాజ్యసభకు ఎంపిక చేయడంతో ఆయన నేడు (మంగళవారం) నామినేషన్ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో టిడిపి నాయకులు విజయవాడ బయలుదేరారు. సానా సతీష్ నామినేషన్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ కాకినాడకు చెందిన సానా సతీష్ ఉద్యోగం, వ్యాపార రంగాల్లో మంచి పేరొందారని, తన పేరు మీద ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, పార్టీకి కష్ట కాలంలో అండగా నిలిచారని, ఇటీవలే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నిక కావడం, నేడు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడం కాకినాడ జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దివంగత నేత వరుపుల రాజాకు సానా సతీష్ అత్యంత సన్నిహితుడని, నియోజకవర్గ అభివృద్ధిలో సానా సహకారం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి గోపాలకృష్ణ, ఈగల దేవుళ్ళు, త్రిమూర్తులు, సురేష్, భాస్కరబాబు, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టిన జగ్గంపేట పంచాయతీ సర్పంచ్..

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట పంచాయతీ సర్పంచ్ బచ్చుల నాగరత్నం, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో పలు వీధులలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం రాత్రి గ్రామంలో పాగింగ్ మిషన్ తో మోటార్ సైకిల్ ద్వారా దోమల నివారణ పొగను స్ప్రే చేశారు. టిడిపి నాయకులు బచ్చుల సుధీర్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణ పనులు చేపట్టారు..

## ఘనంగా శ్రీ శివరామకృష్ణ మూడవ వార్షికోత్సవం

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి అన్నపరాజపేటలో శ్రీ శివరామకృష్ణ ఆశ్రమం నందు మూడవ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆశ్రమం నందు సమరససనంద సద్గురు మూర్తి రామాయమ్మ మాతాజీ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమం బలిరెడ్డి కృష్ణార్జున గురువు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి గ్రామ లోని భక్తులు కాకుండా ఇతర గ్రామాల నుంచి కూడా వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# పేదల భూములకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా

**వైసిపి ప్రభుత్వ హయంలో జరిగిన భూ మాఫియాతోనే భూ తగాదాలు**

**ఇక భూమి ఎవరు ఆక్రమించినా జైలుకే**

**త్వరలో అలాంటి వారిపై చర్యలకు కూటమి ప్రభుత్వం చట్టం**

**ఇర్రిపాక, తామరాడ గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సులలో జ్యోతుల నవీన్**



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలం ఇర్రిపాక, కిర్లంపూడి మండలం తామరాడ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ రెవెన్యూ సదస్సులకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో విశిష్టతగా జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదల భూములు ఆక్రమిస్తే వారు జైలుకు వెళ్ళడం తప్పదని అలాంటి వారిపై కూటమి ప్రభుత్వం త్వరలో చట్టం తీసుకొస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదల భూములకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకు రక్షణగా నిలుస్తారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూమాఫియా తోనే రాష్ట్రంలో ప్రస్తుతం భూతగాదాలు నడుస్తున్నాయని అన్నారు. వైసీపీ పాలనలో పేదల భూములను అక్రమంగా దౌర్జన్యంగా లాక్కొని మాఫియా విచ్చలవిడిగా సాగించడం వల్లనే వైసిపి పార్టీ టీడీపీ కూటమి పార్టీ చేతిలో ఓడిపోవడానికి ప్రధాన కారణమన్నారు అంతే కాకుండా జగన్ ముఖ్యమంత్రిగా ప్రజల ఆస్తులపై బ్యాంకు రుణాలు కాజేసేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏలేరు ఆధునికరించడానికి గోదావరి జలాలు పురుషోత్త పట్నం లిఫ్ట్ ద్వారా అనుసంధానం చేశారని కూటమి ప్రభుత్వం రైతుల పాలిట ఆత్మబంధువుగా ఈరోజు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట రమేష్, కిర్లంపూడి ఎమ్మార్వో, ఎస్సీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పైడిపాల వ్యూరిబాబు, అనుకుల శ్రీకాంత్ , పాఠం శెట్టి మురళి, నీలం శ్రీను, బుర్రి సత్తిబాబు, తూము కుమార్, జ్యోతుల సత్యమూర్తి, జ్యోతుల నాగబాబు, కంచుమర్తి రాఘవ, కుర్ల చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన సూపర్ సిక్స్ పథకాలు: వైసీపీ నేత మురళీకృష్ణంరాజు

**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ముదునూరి**




ప్రజాభూమి శంఖవరం:

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై 13 నుంచి వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నది. దీనిలో భాగంగా వైయస్సార్ సిపి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం మంగళవారం కాకినాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లాల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు. పథకాలు అమలులో మాట తప్పిన కూటమి సర్కారుకు వ్యతిరేకంగా నిర్వహించే ఆందోళనలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు, తుని నియోజకవర్గల ముఖ్య నేతలు ముదునూరి మురళీకృష్ణంరాజు, యనమల కృష్ణుడు హాజరయ్యారు. తొలుతగా ఇరువురు బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్చం అందించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి ప్రజాభూమి తో చరవాణిలో మాట్లాడుతూ ప్రతి ఎన్నికల ముందు అమలు చేయలేని హామీల ఇవ్వడం, అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయకుండా మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6నెలలు గడిచిన అమలు కాని సూపర్ సిక్స్ పథకాలు,ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వైఫల్యాలు కారణంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఇబ్బందులు గురవుతున్నారని మురళీ కృష్ణంరాజు విమర్శించారు. పార్టీ అధినేత జగన్ ఆదేశాలతో ఈ నెలలో ప్రజల తరఫున ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# బిగ్ షాట్స్ కు బిగ్ ఛాలెంజ్

**తప్పుడు విశ్లేషణలు కారుకూతలపై కన్నెర్ర జేసిన సెజ్ రైతులు**

ప్రజాభూమి తుని




ఎకరాకుమూడేసి లక్షలు విదిల్చి బలవంతంగా లాక్కున్న భూములను పరిశ్రమల ముగుసుగులో కోట్లు చేతులు మార్చుకున్న బిగ్ షాట్స్ ను వెనుకేసి రావడంలో మతలబేంటని ప్రశ్నించారూ సెజ్ బాధిత రైతాంగం.కారు కూతలు మాని తప్పుడు రాతలు రాసే మీడియాకు తమ బాధలు పట్టావా...ఎందుకీ రాద్దాంతం...ఎవరి కొమ్ముకాసేందుకు ఈ విశ్లేషణలంటూ అగ్గి మీద గుగ్గుల మవుతున్నారూ సెజ్ బాధితులు.19 ఏళ్ళుగా పోరాడుతున్న తమ ఇబ్బందులను యనమల రామకృష్ణుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తే వీరి కెందుకు అంత మంటని సెజ్ పోరాట సమితి నాయకులు పేకేటి యజమాని,కాలిపోయిన చంద్ర రావు మండిపడ్డారు.ఓ రెడ్డి గారు ఓ రాజు గారు,ఓ చౌదరిగారు మూడుగుళ్ళాటలో నలిగిన తమ లిఖిత పూర్వక పిర్యాదు ఆధారంగా యనమల యధాతథంగా లేఖలో పేర్కొన్నారని దీనికి పెడార్థం తీసి కోనను ఏ నట్టేట్లో ముంచుతారని ప్రశ్నించారు.నిజాయితీ,నిబద్ధత గల యనమలను ఇంతవరకూ ఎవరూ వేలెత్తి చూపలేక పోయారని,ఎవరో మెప్పు కోసం మచ్చ లేని చంద్రుడు లాంటి యనమలపై బురద చల్లితే సహించేదీ లేదని అరిగెల నర్సింహమూర్తి హెచ్చరించారుయాంకర్ 2.ఓ రెడ్డి గారూ..ఓం చౌదరి గారూ..ఓ రాజు గారు మీ పేర్లు వెనుక ఆ తోకలెందుకని ఓగేయ రచయిత ప్రశ్నించినప్పుడే మీరు స్పందిస్తే బాగుండేదీ ఎంతో మా అర్జీల్లో మీ పేర్లు వెనుక సముచిత గౌరవం ఇచ్చినట్టే యనమల తన లేఖలో ఇమిడిచారని అయితే కులాల మధ్య చిచ్చు రేపే కొన్ని మీడియా సంస్థలు తాడూ బొంగరం లేని కట్టు కథల వద్దనపై కాకినాడ జిల్లా కోన ప్రాంత దళిత ప్రజాప్రతినిధులు దళిత సంఘాల నేతల్లో ఆగ్రహ జ్వాల ఎగిసిపడుతుంది. ఎందుకయ్యా..మీ గోల ఎవరిని ఉద్ధరించడానికి యనమల లేఖపై పెడార్థాలు తీస్తున్నారని కొత్తపాకల సర్పంచ్ అంగులూరి సుధాకర్, తొండంగి సర్పంచ్ సోమాల ప్రసాద్ ప్రశ్నించారు.మా పూర్వీకుల నుంచీ తమకు ఏ న్యాయం జరిగినా అది యనమల రామకృష్ణుడు చూపించిన కరుణే... ఇందులో సందేహమే లేదు.అందుచేతనే ఎస్ ఈజడ్ పేరుతో సాగిన సాగుతున్న రియల్ ఎస్టేట్ బాగోతాన్ని యనమల ముందు పెట్టామని బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా ఆయన స్పందించి ప్రభుత్వానికి లేఖ రాస్తే మీకెందుకు , ప్రశ్నించారు

# రాజ్యసభకు ఎంపికైన బీద మస్తాన్ రావు, సానా సతీష్ బాబులను సత్కరించిన టిడిపి, మంత్రులు ఎమ్మెల్యేలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట



తెలుగుదేశం పార్టీకి చెందిన బీద మస్తాన్ రావు, సానా సతీష్ బాబులను రాజ్యసభకు ఎంపిక చేయటంతో మంగళవారం అమరావతి లోని సచివాలయంలో తెలుగుదేశం పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మస్తాన్ రావును సానా సతీష్ బాబును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా కాకినాడకు చెందిన సానా సతీష్ బాబుకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాకినాడ జిల్లాకు చెందిన టిడిపి నేతలు పాల్గొన్నారు.

# యనమల పై ' అక్కసు ' సమర్థనీయమా ?

## వారి ' ఆత్మీయ ' బంధం ప్రశ్నించ తరమా ?

## సీనియారిటీ కి గౌరవం ఇవ్వడం అన్యాయమా ?

ప్రజాభూమి తుని



దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు టీడీపీ లో అధికార,ప్రతిపక్ష హోదాలలో ఉన్నతికి ఎదిగిన యనమల రామకృష్ణుడు మీద సొంత పార్టీ నేతలు అక్కసు వెళ్లగక్కడం , రచ్చ చేయడం ప్రశ్నార్థకం అవుతోంది. బిసి ల పట్ల ఆయన ఏనాడూ గళం వినిపించారు లేదని చెబుతున్న ఈ ప్రబుద్ధులు ఇంతకాలం వారెందుకు నోరు మెదపలేదన్నది మరొక ప్రశ్న.పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కి ఈ విషయం తెలియకుండానే అండగా ఉన్నారా అంశం ఉత్పన్నమవుతోంది. వీరిద్దరి మధ్య ఏర్పడిన బంధం,లో గుట్టులు కేవలం నమ్మిక మీద కొనసాగిందని సీనియర్ నేతలకు తెలియవా అని అడుగుతున్నారు. రాజ్యాంగం మీద పట్టు ఉన్న యనమల నాడు స్పీకర్ హోదా లోఎన్టీఆర్ పట్ల రాజీ లేకుండా పదవిచ్యుతుడిని చేసి చంద్రబాబు సిఎంగా తొలిసారి కిరీటం పెట్టారని నర్మగర్భంగా చెప్పొచ్చు. ఈ విషయం లో న్యాయ స్థానాలు సహితం తప్పు పట్ట లేదాన్న విషయం నేతలు జ్ఞప్తి కి తెచ్చుకోవాలి. చౌదరి కులం మీద రామకృష్ణుడికి అయిష్టత ఉంటే బాబుకి సానుకూలంగా వ్యవహరించే వారా ఒక్కసారి ఆలోచించు కోవాలి. రాజకీయాలలో ఎవరు ఎవర్ని అణచివేతకు గురుచేయారు. నేతలు ప్రదర్శించే చాణక్య నీతి ప్రతిభకు అద్దం పడుతుంది.ఇందుకు స్వర్గీయ బాలయోగి లోక్ సభ స్పీకర్ గా ఎదిగదంలో తెర వెనుక యనమల లేరన్న అంశం వ్యాఖ్యలు చేసే నాయకులు కాదనగలరా ?

ఆనాటి పరిస్థితులకు యనమల సూచనలు మంచి ఫలితాలు ఇవ్వడంతో పార్టీ కూడా ప్రాధాన్యత ఇచ్చింది. ఇందుకు ఈర్ష్య పడటం , నేటికీ కొనసాగించడం నేతల యోగ్యతను దర్పం పడుతోంది.పదవులు .... దేశం పార్టీ , అధ్యక్షుడు కష్టసమయంలో వున్నప్పుడు ట్రబుల్ షూటర్ హోదాలో రామకృష్ణుడు పరిష్కరించి అంశాలు కోకొల్లలు. అంత ఎందుకు గత ఏడాది చంద్రబాబు రాజమండ్రీ జైలు లో వున్నప్పుడు మిలాఖత్ లో తొలిసారి యనమలతోనే భవిష్యత్ కార్యక్రమాల మీద చర్చ చేసినా వైనం ఒక ఉదాహరణ.ఇలా ఎందుకు చేశారని ఎవరయినా ఆనాడు అడగ లేక పోవడం వారికి ప్రతిభ లేదన్నది స్పష్టం.పదవుల కోసం రామ కృష్ణుడు పరుగులు పెట్ట లేదు.అవి వరించాయి.అయితే రాజ్యసభ సభ్యుడు కావాలన్న కోరిక వున్న పార్టీ నిర్ణయం కోసం రాజీ పది దాదాపు దశాబ్ద కాలంగా ఒడులుకొంటూ వచ్చారు. నేడు పార్టీ నిర్ణయాన్ని కులం పేరుతో ప్రశ్నిస్తున్నారని చెప్పడం విడ్డూరం.

రామకృష్ణుడు కుటుంబసభ్యులకు న్లుగు అవకాశాలు ఇవ్వడం నేరంగా చెప్పడం మరి విడ్డూరం.ఆయా ప్రాంతాల రాజకీయ,కుల,ఆర్థిక సమీకరణాల మేరకు పార్టీ అభ్యర్థులుగా నిర్ణయం చేసింది.వారు గెలుపొందారు.ఇదేదో పెద్ద తప్పుగా పేర్కొనడం సమంజసమా తుని పై మక్కువ....తన సొంత నియోజకవర్గం లో బీసీలు భారిపరిశ్రమల విషయంలో ఆర్థికంగా నష్టపోయారన్నది రామకృష్ణుడు దశాబ్దన్నర కాలంగా అసమ్మతి గళం వినిపిస్తూనే ఉన్నారు. ప్రభుత్వాల మార్పిడులు, నిరుద్యోగం, ఆర్థికంగా స్థానికులు ఎదగా లేక పోవడం ఆయనకు భాద కలిగించాయి. పరిశ్రమల ద్వారా భారీగా లబ్ధి పొందిన వారు నష్టపోయిన వారిని ఆదుకోవలని కోరారు. ఇందుకు వీరికి కులాల ట్యాగ్ తగిలించడం ద్వారా ఆయా కులాలను కించపరచడం జరగ లేదు. ఈ లాజిక్ ను ఎలా మిస్ అయ్యారో విమర్శకులు చెప్పాలి.

ఎవరి అదృష్టాన్ని ఎవ్వరూ కాదనలేరన్న నగ్న సత్యం వీరంతా దిగమింగు కోవాలి. అప్పుడే విమర్శలకు దిగాలి. దేశం అధిష్ఠానం రామకృష్ణుడు లేఖ ను తప్పుగా చెప్పక పోటీ అసమ్మతి వాదులు మీడియా అడ్డు పెట్టుకొని సొంత యూ ట్యూబ్ చానెల్ లో విమర్శలు చేయించడం వారి కుటిలత్వం బైట పడింది.

## వరి వేరుశనగ పంటల సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ

ప్రజాభూమి,రామచంద్రాపురం



రామచంద్రపురం మండలము లోని సి.రామాపురం మరియు బలిజిపల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ లక్ష్మి రైతులకు శిక్షణా వరి వేరుశనగ కార్యక్రమాన్ని నిర్వహించారు,వరి మరియు వేరుసెనగ పంటలలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు,యాజమాన్య పద్ధతులు వివరించారు. ఉద్యాన శాఖ అధికారి సునీల్ మాట్లాడుతూ మామిడి రైతులందరూ పంటల భీమా చేసుకోవాలని కోరారు,భీమా ప్రీమియం (1750రూ – ఎకరాకు) చెల్లించేందుకు డిసెంబర్ 15 వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం త్రీ ఎఫ్ ఆయిల్ ఫాం కంపెనీ రీజినల్ కోఆర్డినేటర్ విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలను ప్రభుత్వం 100% సబ్సిడీ తో అందిస్తోందని,పంట సాగు నుంచి మార్కెటింగ్ వరకు అన్నీ విధాల సహాయసహకారాలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని స్రవంతి,రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## శీ చైతన్య పాఠశాల లో సేఫ్ ఇండియా -రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్ పాల్గొన్న.టూటౌన్.ఎస్ఐ రాజాజమోహన్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపూర్. శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగం గా జరిగిన కార్యక్రమం లో రూరల్ ఎస్ ఐ రాజామోహన్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివరించడానికి ,ట్రాఫిక్ రూల్స్ ను విద్యార్థులకువివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాలుతో కలిసి అవగాహనా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఆర్.ఐ.సురేంద్ర ,ప్రిన్సిపాల్అదినారాయణ,డీన్ శ్రీనివాసులు,ఏ ఓ. కృష్ణ రెడ్డి తో పాటుఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలంపిలుస్తుంది - పంటలను పరిశీలించిన ఏ ఓ దేవి రెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం లోని నికరంపల్లి, పెద్దనాగు లవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటను రైతులతో కలిసి పరిశీలించి, కత్తెర పురుగును గమనించడం జరిగింది. దాని నివారణకు ఇమామేక్టిన్ బెంజో యెట్ 100 గ్రాములు, లేదా క్లోరాన్ ట్రినిపోల్ఏ60. ఎం.ల్ ఒక ఎకరమునకు పిచికారచేసుకోవాలని వివరించారు. తదుపరి నికరంపల్లి, పెద్ద నాగులవరం గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి రబీ సీజన్ 2024-25 యందు రైతులు వేసిన అన్ని పంటలను రైతుసేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా శనగ, మిరప, మొక్కజొన్న, జొన్న, మినుము, మిరప పంటలను సాగు చేసిన రైతులు బీమా చేపించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎం ఐ పి ఓబయ్య ,నికరంపల్లి, పెద్దనాగులవరం వీ.ఏ.ఏ లు గణేష్ సాగర్, నవ్యభారతి మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్లై ఓవర్ పై మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడు మృతి

### ప్లై ఓవర్ పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం రాయవరం రైల్వే వంతెనపై అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి బోల్తా, ప్రమాదంలో తమ్ముడు చిలకా యశ్విన్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి. రాయవరం రైల్వే వంతెన పై ప్రతినిత్యము వందల సంఖ్యలో బైకులు ఆటోలు ప్రియనిస్తున్నాయి ప్రతినిత్యము మార్కాపురం టు ఒంగోలు వెళ్లి బస్సులు ఇలా ఎన్నో వాహనాలు వెళ్తున్నాయి ప్రతి నెలలో రెండు మూడు యాక్సిడెంట్లు అవుతున్నాయి ఆర్ ఎం బి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు అని స్థానిక.ప్రజలు వాపోతున్నారుమార్కాపురం మండలానికి చుట్టుపక్కల 20 గ్రామాల వాహనదారులకు పెద్ద శాపముగా మారింది వంతెన పైన మలుపు మార్గాన రెండు రోజుల క్రితం ఒక యువకుడు బైక్పై వెళ్తూ మృతి చెందాడు ఇప్పటివరకు సుమారు 30 మంది వరకు వాహనదారులు మృతి చెందినారు కావున ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా ఈ సమస్యపై స్పందించి వాహనదారు లు వంతెన మలుపుపై యాక్సిడెంట్లు కాకుండా స్పీడ్.బ్రేకర్లు. కానీ. ఏమైనా ప్రత్యామ్నాయ.మార్గాలు.ఏర్పాటు.చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు

## గుండోడు కణం బాట అభివృద్ధికి మహర్దశ

ప్రజా భూమి,రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలం నెన్నూరు నుండి టీటీ కండ్రిక వరకు ఉన్న రాజుల కాలం నాటి రాజ బాట అభివృద్ధి కొరకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు మంగళవారం మండల రెవెన్యూ సిబ్బంది భూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణాధికారి కోరా హరి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పులివర్తి నాని ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ డిఇ, ఏ ఇ లు వచ్చి ఈ రోడ్డుని పరిశీలించి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డుకు కావలసిన భూమిని సర్వే చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వ అనుమతులు రాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి చెందితే అనేక గ్రామాల ప్రజలు తిరుపతికి వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.



## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం కిట్స్ ట్రెనింగ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఇంజనీరింగ్ క్లాస్ రూమ్‌లో బోధనా వ్యూహాలు మరియు సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్ మరియు విజయానికి రోడ్ మ్యాప్ పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం మరియు మొదటి సంవత్సరం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై సెమినార్ నిర్వహించి నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఎస్ కే సలీం బాబు ఐఐటీ నూజివీడు పాల్గొన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం గురించి మాట్లాడుతూ, ఒక ఉపాధ్యాయునిగా క్లాస్ రూమ్ లో మనం ఏ విధంగా వ్యవహరించాలి, విద్యార్థినీ విద్యార్థులకు మనకు ఉన్న సంబంధం గురించి, మనం బోధించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మనం



బోధించే విధి విధానం, మనం బోధించే ప్రతి విషయం కూడా విద్యార్థిని విద్యార్థులకు ఏ విధంగా అందుతుంది, అలానే మనం ఉపాధ్యాయ వృత్తిలో ఏ విధంగా నడుచుకోవాలి గురించి వివరించారు ఈ సమర్ధవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సెమినార్ కు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ పి వై నవీన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ పూణే పాల్గొన్నారు.

ఈ సెమినార్ నిమిత్తం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి కూడా కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని, మనం ఏదైనా జాబ్ గురించి ఆలోచించాలంటే ముందు మనకి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలని, ఈ కాలంలో కమ్యూనికేషన్ స్కిల్స్ లేనిది ఎటువంటి జాబ్ మనం సాధించలేము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్పివి అనిల్కుమార్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, పి. హరిత, జి. వెంకటేశ్వర్లు ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌశల్ రాష్ట్రస్థాయిలో జయకేతనం ఎగుర వేసిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం కౌశల్ లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయికి.ఎంపిక.జయకేతనం ఎగురవేసిన. జిల్లాపరిషత్బాలుర.ఉన్నతపాఠశాల.విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్ళడానికి కృషి చేస్తే చక్కటి ఫలితాలు వస్తాయని, పట్టుదలతో చదివి జ్ఞానం సంపాదించాలని, ఆ జ్ఞానంతో లక్ష్యాలను సాధించాలని ఆ క్రమంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని, అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు చదువుతున్న ముగ్గురు విద్యార్థులు కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షకు ఎంపికయిన సందర్భంగా వారిని అభినందిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో ముగ్గురు విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా శతాధిక వత్సరాల బాలుర ఉన్నత పాఠశాల ఖ్యాతిని మా చిన్నారులు జిల్లా స్థాయిలో చాటి చెప్పడం గర్వకారణమని, వీరిని సమర్థంగా నడిపించి వారు విజయం సాధించేలా తీర్చిదిద్దిన



కౌశల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కాళంరాజు వేణుగోపాల్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చిన్నారులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో కూడా చక్కగా రాణించాలని కోరుకున్నారు.పాఠశాలలోసీనియర్ఉపాధ్యాయులు యన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏకంగా ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవడం సంతోషకరమని,జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి పన్నెండు మంది విద్యార్థులు ఎంపిక అవగా అందులో ముగ్గురు మన పాఠశాల వారు కావడం గర్వకారణమన్నారు..ప్రోగ్రాం కోఆర్డినేటర్ కాళంరాజు వేణుగోపాల్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతుల నుండి ఐదుగురు విద్యార్థులు చొప్పున 15 మంది పోటీ పడగా ,14 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయి ఒక సరికొత్త రికార్డ్ నెలకొల్పారని, వారు రాష్ట్ర స్థాయికి పోటీ పడగా, అందులో ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వారిలో 8 వ తరగతి క్విజ్ విభాగం నందు హరికిరణ్ , 9 వ తరగతి క్విజ్ విభాగం నందు షంషీర్, 8 వ తరగతి పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగం నందు భాను సాకేత్ ముగ్గురూ ప్రథమ శ్రేణిలో ఎంపికయ్యారు. వీరికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక, ప్రైజ్ మనీ అందుకుంటారని అలాగే ఈ నెల 29,30 తారీఖులలో విజయవాడ లో జరిగే పోటీ పరీక్షల నందు పాల్గొనడానికి అర్హత సాధించారని , ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ, అనుక్షణం వెన్నుదన్నుగా నిలబడే ప్రధానోపాధ్యాయుల..ఉపాధ్యాయుల సహకారం తోనే ఇది సాధ్యం అయిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో శ్యామ్ శుభాకర్, గణిత ఉపాధ్యాయులు ఆంజనే యులు, భౌతిక, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు శివకృష్ణ, గాలయ్య, భాస్కర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల భరతంపడతాం- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలంలోని కోలభీమునిపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలోరాష్ట్రంఅధోగతిపాలైందని ఎక్కడ చూసినా భూకబ్జాలు దోపిడీలు పెరిగిపోయాయని, ప్రజలను భయాందోళనకు గురిచేసి భూములను వైసీపీ నాయకులు కబ్జాలు చేసి దోచుకున్నారని దాని నివారించడానికి మన తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఈ ప్రజా దర్బార్ కి సుమారు 78 వేల మంది రెవిన్యూ సమస్యలతో అర్జీలు ఇచ్చారని ఇది పరిశీలించిన గౌరవ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఈ రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని అన్నారు.ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ద్వారా గత ఐదు సంవత్సరాల్లో భూకబ్జాలకు పాల్పడిన వారి భరతంపడతామని ఈ చట్టంలో నిందితులుగా తెలితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు.అందువలన ప్రతి గ్రామంలోతండోపుతండాలుగా ప్రజలు అర్జీలు ఇస్తున్నారని వాటిని తగు పరిశీలన జరిపి త్వరలోనే పరిష్కరిస్తామనితెలియజేశారు.ప్రజలు ఏ



రెవెన్యూ సమస్య ఉన్న ఈ రెవెన్యూ సదస్సులో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు.త్వరలోనే ప్రజలకు నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిరంజీవి మున్సిపల్ కమిషనర్ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో గోల మారి శ్రీనివాసరెడ్డి మరియు మరియురెవెన్యూ సిబ్బంది, సచివాల సిబ్బంది, తెలుగుదేశం నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకు భద్రత కల్పించిన టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ ఎం రాజమోహన్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పులుసుబ్బయ్య కాలనీలోని వాటర్ ట్యాంక్ పై విద్యార్థులు ఆటలాడుతూ ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంకులో పడే అవకాశం ఉందని సాక్షి దినపత్రికలో వాటర్ ట్యాంకు పై యువకుల విన్యాసాలు అనే కథనంపై తక్షణమే స్పందించిన మార్కాపురం రెండవ ఎస్సై డాక్టర్ ఎం . రాజ మోహన్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని అన్ని వాటర్ ట్యాంకుల సమీపంలోని నివాసం ఉండే ప్రజలకు అవగాహన కల్పిస్తూ చదువుకునే విద్యార్థులు వాటర్ ట్యాంకర్ దగ్గరకు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు మంగళవారం ఉదయం పట్టణం లోని పలు వాటర్ ట్యాంకుల దగ్గరికి స్వయంగా వెళ్లి చుట్టుపక్కల ఉన్న ప్రజలకు పలు సూచనలు



చేస్తూ తెలిసి తెలియని వయసులో విద్యార్థులు పాఠశాల ముగిసిన తర్వాత వాటర్ ట్యాంకర్ల పైకి సరదాగా క్రీడలు ఆడటం కోసం వెళ్తూ ఉంటారు అలాంటి వారిని గమనించి వారిని ట్యాంకర్లకు దూరంగా ఉండే విధంగా చూడాలని స్థానిక ప్రజలకు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్ లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శ్రీ చైతన్య స్కూల్ నందు స్మోర్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా సేఫ్ ఇండియా రోడ్డు పేస్ట్ కార్యక్రమాన్ని టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ ముఖ్య అతిధిగా పాల్గొని రోడ్డుప్రమాదాలు, వాటి.వివారణ.గురించివిద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఏ. ఆది నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని విద్యార్థులలో అవగాహన కల్పించారు అవంతరం విద్యార్థులతో స్థానిక విధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.టీ.ఎం. అంజయ్య ఆర్ఎస్ సురేంద్ర కో-ఆర్డినేటర్ వీరాంజినేయులు ప్రిన్సిపాల్ ఏ ఆదినారాయణ డీన్ సిహెచ్. శ్రీనివాసులు ఏ ఓ కృష్ణారెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని.కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.




## కలెక్టర్ గారు.....ఉమ్మడి ఆస్తిపరంగా నాకు న్యాయం చేయండి.

### సిరి వరం సర్పంచ్ కలెక్టర్కు వినతి.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని సిరివరం గ్రామ సర్పంచ్ నేత్రావతి తనకు న్యాయం చేయాలని కలెక్టర్కు వినతి పత్రం సమర్పించింది. మంగళవారం శరీరంలో జరిగిన రెవెన్యూ సదస్సులో సర్పంచ్ నేత్రావతి కలెక్టర్కు తన సమస్యను విన్నవించింది. ఉమ్మడి కుటుంబం నుండి తనకు రావాల్సిన భాగాన్ని తమకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కలెక్టర్ చేతన్ ను వేడుకుంది. వివరాల్లోకి వెళ్తే..... సిరివరం సర్పంచ్ నేత్రావతి భర్త శ్రీనివాసులు గత మార్చి నెలలో మృతి చెందారు. నాటినుండి అత్త,మామలతో పాటు బావ,మరిది కూడా తనను పలు ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని ఆమె కలెక్టర్కు వివరించారు. చివరకు తనకు రావాల్సిన భాగం ఇవ్వాలని మామను నిలదీయగా అతను పోలీసుల సాయంతో తనతో పాటు తన బిడ్డలను కూడా ఇంటి నుండి గెంటివేసి ఇంటికి తాళాలు వేయడం జరిగిందని కలెక్టర్కు తెలిపారు. ఈ విషయం మాధ్యమాల ద్వారా బయటకు రావడంతో తాసిల్దార్ సౌజన్య లక్ష్మి వీఆర్వో సుదర్శన్ ను సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. వీఆర్వో సూచన మేరకు అత్తమామలు తాము ఉన్న ఇంటికి వేసిన తాళాలను తెరవడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమది ఉమ్మడి కుటుంబం అన్నారు. తమ మామ పేరు మీద ఉన్న భూముల్లో తమకు రావాల్సిన భాగాన్ని వచ్చే విధంగా స్థానిక అధికారులను ఆదేశించాలని కలెక్టర్ ను సర్పంచ్ నేత్రావతి ప్రార్థించింది. అందుకు స్పందించిన కలెక్టర్ చట్ట ప్రకారం మీకు రావాల్సిన ఆస్తిని వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకు మండల రెవెన్యూ అధికారులు సహకరిస్తారని సర్పంచ్ నేత్రావతికి కలెక్టర్ చేతన్ వాగ్దానం చేశారు.

## నిత్యం,వాహనాల రద్దీ,, తరచూ ట్రాఫిక్ జామ్, పట్టించుకునేది ఎవరు!

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కడప,చెన్నైజాతీయ రహదారి, భాకరాపేట కూడలిలో,నిత్యం వాహనాల రద్దీతో, ట్రాఫిక్,జామ్ అవుతున్నపట్టించుకునే నాధుడే కరువయ్యారంటూ ప్రయాణికులు మండిపడుతున్నారు మండలంలోని భాకరాపేట నేషనల్ హైవే రోడ్డుపై మంగళవారం ఉదయం కడప బద్వేల్ తిరుపతి నుండి వచ్చే వాహనాలు రద్దీ పెరగడంతో పూర్తిగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది దారి పొడవునా నేషనల్ హైవే పై వందల వాహనాలునిలిచిపోయాయి తరచూ ఇదే తంతు అవుతున్న ట్రాఫిక్ సమస్య క్లియర్ చేసే నాధుడే కరువయ్యారంటూ ప్రయాణికులు మండిపడ్డారు ఇదే రహదారిన దూర ప్రాంతాలైన వివిధ పట్టణాలకు, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పేషెంట్లను 108 వాహనంలో వైద్యశాలకు తరలిస్తూ ఉంటారు ట్రాఫిక్ సమస్యతో, వృద్ధులు చంటి పిల్లలు అవస్థలు పడ్డారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణం నందు సాయిరాం జూనియర్ కాలేజీ నందు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కోఆర్డినేటర్ కూరపాటి శ్యామ్ ధన్ మానవ హక్కుల ఉల్లంఘన జరక్కుండా ఏ విధం గా చూసుకోవాలి ప్రజలందరూ మానవ హక్కుల గురించి తెలుసుకోవాలి మనకి హక్కులు ఏ విధంగా తెచ్చు కోవాలని విషయం గురించి వివరించడం జరిగింది. మదర్ తెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, వివేకానంద ఫౌండేషన్ చైర్మన్ పి రామకృష్ణారెడ్డి మాట్లాడ్డం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ జిల్లా చీఫ్ గంగన్న, పబ్లిసిటీ ఆఫీసర్ ఫణి రావు, సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీనివాసులు, ఫరీదా బేగం, షకీలా, బాలసుబ్రమణ్యం, భాస్కర్, నెల్లూరు జిల్లా చీఫ్ దాసరి సునీల్, జనార్ధనరావు, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## అడవులను పెంచడం,వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత డీఎఫ్ఓ రాజశేఖర్ బాబు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



అడవులను అంతరించిపోకుండా ఉండేందుకు ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవడంతోపాటు మానవ సమాజంలో అడవుల ప్రాముఖ్యత వన్నె ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిగణించాలని ఎర్రచందనం విభాగాధిపతి ఫారెస్ట్ డి ఎఫ్ ఓ రాజశేఖర్ బాబు అన్నారు,మంగళవారం నాడు చింతరాజుపల్లి, దాసలదొడ్డి,బీట్ పరిధిలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ వన సంరక్షణ సమితి సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు అడవుల ప్రాముఖ్యత,వన్నె ప్రాణుల ప్రాముఖ్యత,మరియు అడవులు అంతరించినచో సకాలంలో వర్షాలు కురవవు అని, ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటి రైతులు, సామాన్య ప్రజలు తాగేందుకు చుక్కన్నీరు దొరకదని అనేక ఇబ్బందులకు గురవుతారని అడవులు అంతరిస్తే వన్యప్రాణుల జీవన విధానం ప్రశ్నార్థకంగా మారుతుందని తద్వారా ప్రజానీకానీ కలిగే నష్టాలు వవివరించారు, చింతరాజుపల్లి బేస్ క్యాంపు నందు అడవి నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి బాలసుబ్రమణ్యం మరియు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డ్ ను ప్రారంభించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మార్కెట్,పంచాయితీ ఆఫీస్ వీధి లో రూ.5లక్షల వ్యయంతో సిసి రోడ్ మంజూరు అయింది. మంగళవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పంచాయతీ పరిధిలో పలు వీధుల్లో రోడ్లు మంజూరయ్యాయని అన్నిటిని పూర్తి చేస్తామన్నారు. పంచాయతీని సస్యశ్యామలంగా చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లేత్ మిషన్ షరీఫ్, టీడీపీ నాయకులు వెంకటయ్య, ప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

ప్రజా భూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారంరాజనీతి శాస్త్రం మరియు జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం"ను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగామానవ హక్కుల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ గంగన్న పాల్గొని మానవ హక్కుల పట్ల, హక్కుల ఉల్లఘనజరిగినప్పుడు చేయవలసిన విషయాల గురించి తెలిపారు.కార్యక్రమం అనంతరం గంగన్నకి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, యన్ యన్ యస్ కో ఆర్డినేటర్లు కళ్యాణ్ కుమార్, మల్లి ఖార్జున మరియు అధ్యాపకులు సులోచన, శివారెడ్డి,వెంకట్రావు, శ్రీధర్ మూర్తి, వై ఈశ్వరయ్య ఇతర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హరినాథ్ రెడ్డి ని పరామర్శించిన తులసి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)



పులివెందుల నియోజకవర్గం,తొండూరు మండలం క్రిష్ణంగారి పల్లె కు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు పల్లేటి భాస్కర్ రెడ్డి కుమారుడు హరి నాథ్ రెడ్డి బెంగుళూరులో చికిత్స చేయించుకొని ఇటీవలనే ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకు న్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్.తులసి రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, నాగరాజు, వినయ్ లు మంగళ వారం ఆయన నివాసం చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు.

## నిర్మాణాలు జరగక నిలిచిపోయిన వైయస్సార్ క్రికెట్ స్టేడియం

### నిధులు లేకపోవడంతో నిలిచిన నిర్మాణాలు

### నిర్మాణాలు ఆగిపోవడంతో రోడ్డున పడ్డ సిబ్బంది కుటుంబాలు

ప్రజాభూమి, పులివెందుల

గత ప్రభుత్వంలో పులివెందుల సుందరీకరణలో భాగంగా వందల కోట్ల నిధులను కేటాయించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన విషయం విధి తమే.అయితే పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయం రింగ్ రోడ్డు సమీపంలో వైయస్సార్ క్రికెట్ స్టేడియం పనులు నిధులు లేకపోవడంతో అర్ధాంత రంగా నిలిచిపోయాయి. పనులు పూర్తికాకుండానే భవనాలు పాత బడుతున్నాయి.వైకాపా ప్రభుత్వం లో తొలుత ఆగ మేఘాల మీద క్రికెట్ స్టేడియం పనులు ప్రారంభమయ్యాయి, తర్వాత నిధులు కేటాయించకపోవడంతో స్టేడియం పనులు అర్థార్థంగా నిలిచిపోయాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం నిధులు కేటాయించకపోవడంతో వైయస్సార్ క్రికెట్ స్టేడియం క్రీడాకారులకు కలగానే మారిపోయింది. ఇంక స్టేడియం పనులు కొనసాగవని, అధికారులు ఇక్కడ ఉన్న సిబ్బందిని తొలగించారు. మరికొంత మంది సిబ్బంది జీతాలు రాకపోవడంతో ఇబ్బందు లు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. అదీ కాక స్టేడియం భవనాలలో పాములు ఎక్కువగా ఉన్నా యంటూ తమకు ప్రాణ భయం ఉందని సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందిం చకపోవడం దారుణం అని సిబ్బంది వాపోతున్నా రు. ఇప్పటికైనా కూటమి నాయకులు స్పందించి క్రికెట్ స్టేడియం పనులను పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని క్రీడాకారులు ,ప్రజలు కోరుతున్నారు.



%ళ7:43 జూఎ, 10/12/20248% ం91 94404 71250: జిల్లాలో అరుదైన అవార్డు దక్కించుకున్న మేజర్ పంచాయతీ ఎంపీడీవో ముకుంద రెడ్డి ప్రజా భూమి ముద్దనూరు స్థానిక మేజర్ పంచాయతీ లో సీఈసీ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మించి మరుగుదొడ్ల నిర్వహణలో ప్రజలకు అవగాహన కల్పించినందుకు గ్రామ సర్పంచ్ శ్రీమతి బోనం సరళకు జిల్లా అధికారులు మంగళవారం అవార్డు అందజేశారు, కడప డి పి ఆర్ సి భవనములో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీమతి ఓబుళమ్మ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి సర్పంచ్ శ్రీమతి సరళాను సన్మానించినట్లు ఎంపీడీవో ముకుంద రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రింట్, సోషల్ మీడియకు తెలియజేస్తూ జిల్లాలో మొత్తం మూడు గ్రామపంచాయతీలకు అవార్డులు దక్కగా ముద్దనూరు గ్రామ పంచాయతీకి ఈ అరుదైన అవార్డు రావడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి శ్రీ కె వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శి ఎల్ నరసింహులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి హరీష్, %వీ=జ% కరీమున్నిసా బేగం పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రాణహాని కలిగితే రాష్ట్రం అట్టుడికి పోతుంది జనసేన నాయకులు

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వాలి జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య

ప్రజాభూమి పోరుమామిళ్ల:

సోమవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కొందరు బెదిరింపు కాల్స్ చేయడం సరైన పద్ధతి కాదని పోరుమామిళ్ల జనసేన పార్టీ నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్యలు, జిల్లా కన్వీనర్ వెంకటేష్, నగిరి రమణయ్య పేర్కొన్నారు. పోరుమామిళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇలాంటి బెదిరింపు కాల్స్ 100 కాదు 1000 వచ్చిన మా నాయకుడిని ఏమి పీకలేరని వారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని అది చూసి ఓర్వలేక ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని వారన్నారు. పవన్ కళ్యాణ్ దేశంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ కు జడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ



ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రాష్ట్ర హెూం మంత్రి అనిత ను విన్నవించుకున్నారు. దమ్ము ధైర్యం ఉంటే ఎదురుగా చూసుకోవాలి కానీ ఫోన్లు చేసి బెదిరిస్తే సరైన పద్ధతి కాదు అన్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్ జోలికి వస్తే ఊరుకోమని రాష్ట్రం అట్టుడికి పోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయణపు మోహన్, ప్రసాద్ ,సిద్దయ్య, శ్రీనివాసులు, రమణయ్య పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీల తొలగింపు

### మున్సిపాలిటీ పరిధిలో సమస్యలపై తక్షణమే స్పందిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాముడు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రధాన రహదారిలో రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది తొలగింప చేశారు. గత కొన్ని నెలల నుంచి రోడ్డుకు అడ్డంగా ఫ్లెక్సీలు ఉన్నాయని దీంతో వాహనదారులు,పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ వారు పట్టించుకోని పాపాన పోలేదు. దుకాణ యజమాని తన పలుకుబడితో రాజకీయ నాయకులకు ఫోన్ చేస్తూ, కొందరి అధికారులకు మామూలు అందజేస్తూ రోడ్డుకు అడ్డంగా ఉన్న బోర్డును తొలగించకుండా ఇన్ని రోజులు ఆపగలిగాడు. రోడ్డుకు



అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు దృష్టికి కొందరు తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ రాముడు తక్షణమే బోర్డును తొలగించాలని సిబ్బందిని ఆదేశించడంతో సిబ్బంది దుకాణం వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగింప చేశారు. మున్సి పాలిటీలోని ప్రతి సమస్యను తనే ముందుండి స్వయంగా పరిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాముడు కి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## జిల్లాలో అరుదైన అవార్డు దక్కించుకున్న మేజర్ పంచాయతీ :ఎంపీడీవో ముకుంద రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక మేజర్ పంచాయతీ లో సీఈసీ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మించి మరుగుదొడ్ల నిర్వహణలో ప్రజలకు అవగాహన కల్పించినందుకు గ్రామ సర్పంచ్ శ్రీమతి బోనం సరళకు జిల్లా అధికారులు మంగళవారం అవార్డు అందజేశారు, కడప డి పి ఆర్ సి భవనములో జిల్లా పరిషత్ సీఈఓ ఓబుళమ్మ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి సర్పంచ్ శ్రీమతి సరళాను సన్మానించినట్లు ఎంపీడీవో ముకుంద రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రింట్, సోషల్ మీడియకు తెలియజేస్తూ జిల్లాలో



మొత్తం మూడు గ్రామపంచాయతీలకు అవార్డులు దక్కగా ముద్దనూరు గ్రామ పంచాయతీకి ఈ అరుదైన అవార్డు రావడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి శ్రీ కె వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శి ఎల్ నరసింహులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి హరీష్, కరీమున్నిసా బేగం పాల్గొన్నారు.

## రెండో రోజూ కొనసాగిన కార్మికుల సమ్మె-ప్రత్యామ్నాయ చర్యల్లో అధికారులు

### -సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు వేతనాల పెంపుతో పాటు న్యాయమైన కోర్కెలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు. ఈ సమ్మె రెండో రోజు కు చేరింది. మంగళవారం కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అక్కడి నుండి తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి, కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో సమ్మెలో బైఠాయించారు. ఈ సందర్భంగా నాయకులు బాబా ఫక్రుద్దీన్, రఘు, కోటేశ్వర్లు మాట్లాడుతూ, తమ సమస్యలను పరిష్కరించే వరకు విధులకు హాజరు కాకుండా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు పాల్గొన్నారు.

రెండు రోజులుగా నిలిచిన సేవలు


మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్లడంతో రెండు రోజుల నుంచి పట్టణంలో నీటి సరఫరాతో పాటు వీధి దీపాలు వెలగక పోవడంతో పట్టణంలో చీకటి కమ్ముకుంది. దీంతో పాటు నీటి సరఫరా నిలిచి పోవడంతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టిన అధికారులు

మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో సేవలు నిలిచి పోయాయి. దీంతో మున్సిపల్ ఎం.ఈ. బాల సుబ్రమణ్యంతో పాటు ఇంజనీయర్లు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. వాటర్ మ్యాన్ ల స్థానంలో కొత్తగా వాటర్ మెన్ లను తీసుకోవడంతో వీధి దీపాల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం నుండి పూర్తి స్థాయిలో సేవలను అందించడానికి అవసరమై చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

అత్యవసర సేవలు నిలపకుండా చూడాలి

గత రెండు రోజులుగా సేవలు నిలిచి పోవడంతో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తి గత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, టిడిపి పట్ట ణ అధ్యక్షులు, కౌన్సిలర్ రమేష్ కుమార్ లు యూనియన్ గౌరవాధ్యక్షులు ఇదాయత్, నాయకులు బాబా ఫక్రుద్దీన్, రఘులతో మంగళవారం చర్చించారు. డిమాండ్లను ఎమ్మెల్యే బాలకృష్ణకు వివరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని, అత్య వసర సేవలను నిలపకుండా సేవలను అందించాలని వారికి సూచించారు, దీనిపై నాయకులు కార్మికులతో చర్చించి నిర్ణయం తీసు కుంటామని తెలిపారు.





## శ్రీ దత్త జయంత.సప్తాహా మహెూత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం నందు మంగళవారము శ్రీ దత్త జయంతి సప్తాహా మహెూత్సవాలు సందర్భంగా మూడవ రోజు స్వామి వారికి సహస్ర చామంతి పుష్ప పూజ జరిగినది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ దత్తాత్రేయ స్వామివారి దర్శనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఈవో సౌజన్య మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## పెనుకొండ బాబయ్య ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేద్దాం



ప్రజాభూమి, హిందూపురంటౌన్

పెనుకొండలో వెలసిన సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ 752 ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయాలని పలువురు ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని గౌసియా మసీదు ఆవరణంలో ఉరుసు మహోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదీ నుంచి ఉరుసు మహోత్సవాలు ప్రారంభమవుతున్నాయన్నారు. ఇందులో భాగంగా 13వ తేదీ శుక్రవారం 37వ జాతీయ సమైక్యత సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సెమినార్ కు రాష్ట్ర మంత్రులతో పాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు పాల్గొనడం జరుగుతుందన్నారు. అదే రోజు తెల్లవారుజామున దర్గా పీఠాధిపతి తాజ్ బాబా పవిత్ర గంధాన్ని బాబా వారికి సమర్పించడం జరుగుతుందన్నారు. అదే రోజు గొప్ప ఖవ్వాలి సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14వ తేదీ శనివారం రాత్రి ఖవ్వాలి, ఆదివారం తెల్లవారుజామున ఆసాయే ముబారక్, 15వ తేదీ సోమవారం ఖవ్వాలితో పాటు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 22వ తేదీ వరకు ఉరుసు ఉత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్రాతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌసియా మసీదు నిర్వాహకులు ఫారూఖ్ సేట్, అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్. అహలే సున్నతుల్ జమాత్ ఉపాధ్యక్షులు ఇద్రిస్, కోశాధికారి షబ్బీర్, మౌలానాలు, గౌసియా మద్రాసా విద్యార్థులు పాల్గొన్నారు.

## జామియా మసీదు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

### -విన్నవించిన హిందూపురం మైనార్టీ టిడిపి నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన జామియా మసీద్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళవారం నంద్యాలలో మంత్రి ఫరూక్ ను కలిసి హిందూపురం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు విన్నవించారు. ప్రభుత్వం నుండి రూ2.50 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గత టిడిపి ప్రభుత్వంలో నిధుల మంజూరు చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో నిధులు నిలిపివేయడం జరిగిందన్నారు. తిరిగి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో జామియా మసీదుకు యధావిధిగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు మంత్రిని కలవడం జరిగిందన్నారు. జామియా మసీదు నిర్మాణానికి గతంలో మంజూరైన నిధులు తిరిగి యధావిధిగా మంజూరు చేయాలని మైనార్టీ నాయకులు డైమండ్ బాబా, సయ్యద్ అంజాద్ ఖాన్, బాషా, ఆమీన్, అన్వర్ వినితి పత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు మైనార్టీ నాయకులు తెలిపారు. అర్ధాంతరంగా ఆగిన మసీదు నిర్మాణానికి మంత్రి నిధుల మంజూరుకు హామీ ఇవ్వడం పట్ల టిడిపి మైనార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో లిఫ్ట్ ఏర్పాటు

### లిఫ్ట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఇతర కార్యక్రమాలు, సమావేశాలలో పాల్గొనే వయోవృద్ధులకు, వివిధ రకాల ప్రతిభావంతుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేశారు. మంగళవారం రెవెన్యూ భవనంలో లిఫ్ట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లానందు నలుమూలల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) ఇతర కార్యక్రమాలు, సమావేశాలలో పాల్గొనే వయోవృద్ధులకు, వివిధ రకాల ప్రతిభావంతుల అవసర నిమిత్తం వారికోసం లిఫ్ట్ ప్రారంభోత్సవం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ తిప్పేనాయక్, కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య, ఏపీఈడబ్ల్యుఐడిసి డిఈ రమణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కంది లో సస్యరక్షణ చర్యలు . ఏవో కాత్యాయని.

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో ఖరీఫ్ సీజన్ లో కంది దాదాపు 2395 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. అయితే కంది ప్రస్తుతం పూత మరియు పిందె దశలో ఉన్నది. ప్రస్తుతం కంది పంటను మరూక మచ్చల పురుగు వలన పూత మరియు పిందె రాలుతూ, ఆకులు గూడు కడుతూ, ఎక్కువగా నష్టం వాటిల్లుతుంది. దీని నివారణకు గాను ఎమామెక్టిన్ బెంజోయేట్ 100గ్రాములు (1ఎకరానికి) లేదా క్లోరంట్రనిలిప్రోల్ 60 మీ.లి (1ఎకరానికి) లేదా నోవాల్యూరాన్ 400 మీ.లి (1 ఎకరానికి) 10 రోజుల వ్యవధి లో పురుగు మందులు మార్చి వాడుకుంటే పురుగు అదుపులో ఉంచవచ్చు అని మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కాత్యాయిని తెలిపారు.

గమనిక= కాయ దశలో ఉన్న రైతులు బెట్టకు గురైతే 13:0:45 ను 1 కేజీ ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని ఆమెసూచించారు.

## మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### -నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
### -జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి
### -ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

మానవ హక్కులను పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మానవుడి పుట్టుక నుండి మరణం వరకు ప్రతి అంశం మానవ హక్కుల తో ముడిపడి ఉంటుందన్నారు. మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు లోక్ అదాలత్ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని ఐకాన్ జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందన్నారు. ఈ రాజ్యాంగం లోని మానవ హక్కులను సైతం పొందుపరచడం జరిగిందన్నారు. మానవహక్కులు ఇతరుల స్వేచ్ఛకు ఆటంకం లేకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం హక్కులనే కాకుండా భారతదేశం పట్ల బాధ్యతను కూడా మరచిపోరాదన్నారు. మానవ హక్కుల ప్రకటన నుండే రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు రూపొందాయని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు భారత రాజ్యాంగం నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కు అవకాశం ఉంటుందని



పేర్కొన్నారు. ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సుదర్శన్, కళావతి, సంతోషి కుమారి లు మాట్లాడుతూ, చట్టాల పై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ ప్రాంతంలోని ప్రజలకు విద్యార్థులు చట్టాలపై చైతన్యం తీసుకురావాలన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, నిర్ణయాలు తీసుకుని బాగా చదువుకుంటే భవిష్యత్తు బంగారమయంగా ఉంటుందన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల దినోత్సవం "మానవ హక్కులు-మన భవిష్యత్తు.. ఇప్పుడే 'అనే నినాదాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. మానవ హక్కులను కాపాడుకోవడం ద్వారా మన భవిష్యత్తును కాపాడుకుని అవకాశం ఉంటుందన్నారు.అనంతరం కళాశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన సిఏ -సిపిటి కోర్సును న్యాయవాదులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సురేష్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాబా ఖాన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బైరిశెట్టి, అకాడమిక్ డీన్ వెంకట నందన్, కళాశాల అధ్యాపకులు నాసిర్, శంకర్, గాయత్రి, యామిని, తిప్పే స్వామి, లోక్ అదాలత్ సిబ్బంది శారద, . పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులు

### త్వరితగతిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి.
### జిల్లా కలెక్టర్ చేతన్.

ప్రజాభూమి, లేపాక్షి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు ,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరివరం గ్రామ సచివాలయ ఆవరణలో లేపాక్షి మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని మండల ప్రత్యేక అధికారి ఏపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను గ్రామ పెద్దలు, సివిల్ కోర్టుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. భూ బదలాయింపులు కాకుండా భూములను విక్రయించినా, ఈ ఇతర కారణాలతోనైనా భూములను బదలాయింపు చేసినా వెంటనే అటువంటి భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రెవిన్యూ అధికారులు భూ హక్కుల వివరాలను రైతులకు తెలపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎప్పుడు కూడా చెరువులు ,కాలువలు, చెరువుగట్లు, కాలువ గట్లపై పట్టాలను ఇచ్చే హక్కు ప్రభుత్వానికి కూడా లేదని సూచించారు. అలాంటి పట్టాలను పొందిన స్థలదారులు వెంటనే వాటిని ఖాళీ చేయాలని



పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈనెల ఆరో తేదీ నుండి జనవరి 3వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సదస్సులు ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా రెవిన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పాల్గొనాలని సూచించారు. రీ సర్వే, ఆడంగళ్లలో చేర్పులు, మార్పులు, సర్వే నంబర్లు తప్పుగా రావడం, ఆర్ ఎస్ ఆర్ రికార్డులు, భూమి కొనుగోలు, విక్రయాల సమయంలో పేర్ల మార్పిడి, ఆక్రమణలు, నిషేధిత భూముల జాబితా నుండి తొలగించిన వాటి వివరాలను తెలుసుకొనేందుకు రెవిన్యూ సదస్సులు చాలా ఉపయోగ పడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో 56 రకాల సర్వీస్ లను ఉచితంగా పొందవచ్చన్నారు. మండల రెవెన్యూ యంత్రాంగం అంతా ప్రజల వద్దకే వస్తుందని, రికార్డులన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రజలు నేరుగా రెవిన్యూ సదస్సులకు వచ్చి వినతి పత్రాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సిరివరం గ్రామంలో స్మశాన వాటిక సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ పెద్దలు, మండల తహసిల్దార్ సమక్షంలోనే కలెక్టర్ స్థల సేకరణ విషయాన్ని చర్చించారు. ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉందో గుర్తించి వెంటనే స్మశాన వాటికకు ఆ స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ చేతన్ మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, రెవిన్యూ సమస్యల పరిష్కారానికి స్థానిక రెవిన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని రైతులు, ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంగా కమిటీకి సమర్పించాలని సూచించారు. కార్యాలయాల చుట్టూ రైతులు తిరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆయా పంచాయతీ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి, సర్పంచ్ నేత్రావతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల, వీఆర్వో సుదర్శన్, గ్రామ పెద్దలు పరిగి క్రిష్టప్ప లతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సరస్సులో ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం నాలుగు అర్జీలు, కుల ధ్రువీకరణకు మూడు, జనన సర్టిఫికెట్ కోసం రెండు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఒకటి, రాస్తా సమస్య కోసం మరొక అర్జీ వచ్చినట్లు రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున మృతి

### సంతాపం ప్రకటించిన ప్రముఖులు, వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నేతలు, జర్నలిస్టులు, ఆప్తులు, సన్నిహితులు

ప్రజాభూమి, అనంతపురము


సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు వడ్ల మల్లికార్జున (60) ఆరోగ్యంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని స్థానిక రెవెన్యూ కాలనీ సమీపంలోని షిర్డీ నగర్ లో ఉన్న స్వగృహానికి తరలించారు. మల్లికార్జున మృతి సమాచారం తెలుసుకున్న కమ్యూనిస్టు పార్టీలు, అనుబంధ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకులు, పలువురు జర్నలిస్టులు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, ఆప్తులు మంగళవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ రాష్ట్ర నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, మాజీ ఏఎస్ఎఫ్ జిల్లా నేతలు వి.కే. రంగారెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, వైసిపి రాష్ట్ర నాయకులు కె.వి. రమణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు, ప్రజాభూమి దినపత్రిక అనంతపురం ఎడిషన్ ఎడిటర్ కేపీ. కుమార్, తిరుపతయ్య, లీలాధార ప్రసాద్, రవీంద్ర, వెంకటస్వామి,



ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, జిల్లా గౌరవాధ్యక్షులు, వార్త దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ రాచమల్లు భోగేశ్వర రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఆజాద్, మహేష్, నాగభూషణం, వెటరన్ జర్నలిస్టులు పతకమూరి నాగరాజు, దాస్, రిపోర్టర్లు నగేష్, రవి, శివయ్య తదితరులు నివాళులర్పించారు. మల్లికార్జునకు భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. తాను ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోనే చివరి రోజుల గలపాలని కుటుంబ సభ్యులతో చెప్పి, వెంటనే కనీసం షెడ్ అయినా నిర్మించాలని మల్లికార్జున కోరినట్లు ఆయన సతీమణి పద్మావతి కన్నీరు పెట్టుకుంటూ చెప్పారు. నగరంలోని ఇంజనీరింగ్ కాలేజీ రోడ్డులో ఉన్న హిందూ స్మశాన వాటికలో మంగళవారం సాయంత్రం ఖననం చేసి అంత్యక్రియలు నిర్వహించారు.

## "ఫేస్ వాష్ అండ్ గో "

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లాలోని జాతీయ రహదారులపై కొనసాగుతోన్న కార్యక్రమం



ప్రజాభూమి, అనంతపురము

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పోలీసులు ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. అంతేకాకుండా... కొంచెం టీ తాగమని పోలీసులు తెలియజేస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు. జిల్లాలో గడచిన 24 గంటలలో (మంగళవారం నాటికి) రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై 1088 కేసులు నమోదు చేసి రూ.2,29,250 లు ఫైన్స్ విధించారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై ఓపెన్ డ్రింకింగ్ పై 61 కేసులు, డ్రంకన్ డ్రైవింగ్ పై 15 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా... అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న 95 మంది అపరిచితులను చెక్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంకులు, ఏటీఎం సెంటర్ల భద్రతలో భాగంగా 164 ఏటిఎం కేంద్రాలను తనిఖీ చేసి సెక్యూరిటీని సమీక్షించారు.

విజిబుల్ పోలీసింగ్..వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. జాతీయ,రాష్ట్రీయ, జిల్లా రహదారులు, జిల్లా కేంద్రం, మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో మీపై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677